ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72124

Regd. No. H/SD-6: ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాజువల్	249 సెం. మీ. వరకు సెం. మీ. కి	4.40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	3.30
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాజువల్		33.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు		27.50

(సర్‌ఛార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్



సంపుటి : 14 సంచిక 240 * సికిందరాబాద్ 7—6—1974 శుక్రవారం * 4 పేజీలు : 18 పైసలు

బీహార్ పరిస్థితిపై కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు పరిశీలన

విధాన సభను రద్దుచేసే ప్రసక్తే లేదని నాయకుల దృఢాభిప్రాయం

న్యూఢిల్లీ, జూన్ 6 (పి. టి. ఐ)

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సభ్యులు నేడు ఇష్టాగోష్ఠి సమావేశంజరిపిబీహార్, గుజరాత్ రాష్ట్రాలలో రాజకీయ పరిస్థితి, పార్టీ పరిస్థితిని సమీక్షించారు.

బీహార్‌లో ప్రతిపక్షాల సవాలును పార్టీ ఎదుర్కోగలదని, విధానసభను రద్దుచేయాలన్న కోర్కెను అంగీకరించే ప్రసక్తేలేదని నాయకులువిశ్వాసంతోఉన్నట్టుతెలుస్తున్నది.

గుజరాత్‌లో దాదాపు మూడు నెలల స్తబ్దతఅనంతరం, ప్రదేశ్ కాంగ్రెస్‌సుతిరిగి చైతన్యవంతం చెయ్యడానికై వివాదాస్పదులు కానట్టి కాంగ్రెస్ వాదులతో ఒక చిన్నకమిటీని నియమిస్తున్నారు. గత మార్చి 16వతేదీన గుజరాత్ విధానసభ రద్దుకు దారితీసిన విద్యార్థి ఆందోళనలో పి.సి.సి. సభ్యులు పలువురు రాజీనామా చెయ్యడంతో, శ్రీ జినాభాయ్‌దర్జీ నాయకత్వంలోని ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ అస్తిత్వం కోల్పోయింది.

పార్లమెంటరీబోర్డు సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ అధ్యక్షతవహించారు. శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ ఫక్రుద్దీన్‌అలీఅహ్మద్, శ్రీ వై.బి. చవాన్, శ్రీ సి. సుబ్రహ్మణ్యం సమావేశానికి హాజరైనారు.

సమావేశానికి గైర్‌హాజరైన మరో సభ్యుడు శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్‌ను శ్రీ శంకర్‌దయాళ్‌శర్మ ఆతర్వాతకలుసుకుని ఆయనతో సంప్రతింపులు జరిపారు.

సిరియాఇజ్రాయెల్ మధ్య యుద్ధ ఖైదీల మార్పిడి

డమాస్కస్, జూన్ 6 (ఎ.ఎస్.పి)

సిరియా విడుదల చేసిన 56 మంది ఇజ్రాయిల్ యుద్ధ ఖైదీలను నేడు డమాస్కస్ నుండి టెల్‌అవివ్‌కు పంపించివేసారు. గోలాన్ రంగంలో సిరియా ఇజ్రాయెల్ మధ్య పోరాట విరమణ ఒప్పందం నేటి నుండి అమలులోకి వచ్చింది.

382 మంది సిరియా ఇరాక్ మొరాకో ఖైదీలను ఇజ్రాయెల్ నేడు వదలిపెట్టినది.

బ్రహ్మపుత్ర వరదల తగ్గుముఖం

గౌహతి, జూన్ 6 (పిటిఐ)

బ్రహ్మపుత్ర, దాని ఉపనదులలో నీటి మట్టం క్రమంగా తగ్గుతూ నేటిమధ్యాహ్నం 5 వందల త్రైళ్ళు పొడుగున గల నదీ పరీవాహ ప్రాంతంలో అస్సాంలోని డిబ్రూగఢ్ మిసహా మిగిలిన అన్నిచోట్లాప్రమాద స్థాయికన్న క్రిందికిదిగింది. తిన్సుకియాలో మాత్రం ప్రమాదసూచి 342 అడుగులు ఉండగా నీటిమట్టం 342 పాయింట్ 10 అడుగులు ఉన్నది.

కచార్‌జిల్లాలోని చాలా చోట్ల వరదలలో పరి పొలాలను, జనవాసాలనూ, గ్రామ ప్రాంతాలనూ ముంచివేసిన బరక్, కుషియారా నదులలో నీటి మట్టం కూడా నేడు తగ్గింది.

భారత అణుపరీక్షకు రష్యా మద్దతు కలదని చైనా ఆరోపణ

టోక్యో, జూన్ 6 (పిటిఐ)

భారతదేశం ఇటీవల జరిపిన అణుపరీక్షకు పరోక్షంగా రష్యా మద్దతు ఉన్నదని పెకింగ్‌కు వచ్చిన అధికార జపనీస్ ప్రతినిధి వర్గంతో నిన్న చైనా ఉప ప్రధాని టింగ్‌సియావో పింగ్ అన్నట్టు అసాహిషింబున్ పత్రిక నేడు ప్రకటించింది. భారత అణుపరీక్షపై ఇంతవరకూ చైనా ఎట్టవ్యాఖ్య చేయలేదు.

గుడివాడ అగ్నిప్రమాదంలో ఇద్దరు పిల్లల మృతి

విజయవాడ, జూన్ 6

ఇక్కడికి 35 కిలో మీటర్ల దూరంలోని గుడివాడలో నేడు సంభవించిన అగ్నిప్రమాదంలో గాయపడిన ఇద్దరు పిల్లలు మరణించారు. సుమారు 15 వందల గుడిసెలు దగ్ధమైనట్లు తెలుస్తున్నది. ఈ ప్రమాదంలో ఒక మసలి శ్రీ కూడా ఒడలు కాలి చనిపోయినట్టు అనధికార వార్తలు తెలియజేశాయి. ఆస్తి నష్టం వివరాలు తెలియరాలేదు.

డ్రగ్‌కంట్రోల్ ఉత్తర్వు చిన్న సంస్థలకు వర్తించదని ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 6 (పి.టి.ఐ)

సాలీనా 50 లక్షల టర్నోవర్ మించని ఔషధాల ధరల ఫ్యాక్టరీలకు 1970 ఔషధాల కంట్రోలు చట్టంలోని కొన్ని నిబంధనలు నుండి మినహాయిస్తూ కేంద్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది

నూతన ఔషధాలు, ధరల హెచ్చింపు నిబంధనలు పై తరహా ఫ్యాక్టరీలకు వర్తించవు అయితే కొత్త మందులను, కొత్తధరలను గాని అమలు జరిపిననాటినుండి వారం రోజులోగా ఆ ఫ్యాక్టరీలు ప్రభుత్వానికి వాటి వివరాలు అందజేయవలసియుంటుంది.

ఈ మినహాయింపు వల్ల ఔషధాల తయారీలో అవసరమయే ముడిపదార్థాల ధరల పెరుగుదల నష్టానికి దారి తీయకుండా జాగ్రత్తపడే అవకాశం కలుగుతుంది.

పాత రక్షణకు తోడ్పడే ముఖ్యమైన మందులు మాత్రం సాధ్యమైనంత తక్కువ ధరకే దొరికేట్లు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నది.

రాష్ట్ర స్వపరిపాలనా సమస్యపై కరుణానిధి, పట్నాయక్ చర్చలు

మద్రాసు, జూన్ 6 (పి.టి.ఐ)

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి రాష్ట్రాలకు స్వయం పాలనా ప్రతిపత్తి గురించి దేశ రాజకీయ పరిస్థితి గురించి నేడు తమ స్వగృహంలో ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీబిజూపట్నాయక్‌తో గంటకుపైగా సమాలోచనలు జరిపారు.

కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా అఖిల భారత స్థాయిలో ఏర్పడిన ఏడు పార్టీల ఐక్య సంఘటన విషయం కూడా చర్చకు వచ్చిందని శ్రీ కరుణానిధి తర్వాత పత్రికా విలేకరులకు చెప్పారు

ఏడుపార్టీల సంపూర్ణ విలీనీకరణ లేక కేవలం పార్టీలమధ్య ఎన్నికల ఒప్పందం ఈ రెండూ కాకుండా మరో ప్రతిపాదన చేశానని శ్రీ కరుణానిధి చెప్పారు. అయితే ఆ ప్రతిపాదన ఏమిటో ఆయన వివరించ నిరాకరించారు.

రాష్ట్రాలకు స్వయంపాలనా ప్రతిపత్తి అభ్యర్థనకు బలం చేకూర్చడానికి అఖిల భారత స్థాయిన మహాసభ ఏర్పాటు చేయదలచారాఅని ప్రశ్నించగా అది ఇప్పుడే కాదు, తర్వాత—అని సమాధానం చెప్పారు. ఈలోపల తాను శ్రీ పట్నాయక్‌తో జరిపిన చర్చల దృష్ట్యా లక్ష్య సాధన మార్గంలో ప్రయత్నాలు సాగుతాయని శ్రీ కరుణానిధి చెప్పారు.

త్వరలోనే తాను గుజరాత్‌మాజీముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయిపటేల్‌ను కూడా కలుసుకొనగలనని తమ ఇరువురి సమావేశం ఈ వారాంతంలోగానే జరుగవచ్చునని శ్రీ కరుణానిధి తెలిపారు.

ఒకే సంఘటనదాఏర్పడిన ఏడు పార్టీల నాయకులు జూన్ 15న ఢిల్లీలో సమావేశమై కొత్తపార్టీ పాలసీ కార్యక్రమాలు చిత్తు ముసాయిదాలను పరిశీలిస్తారని శ్రీ బిజూపట్నాయక్ తెలిపారు.

గాంధీతత్వమూల సిద్ధాంతాలు ఆధారంగా దేశ పరిస్థితులకు అనుగుణమైన రీతిలో వాస్తవిక దృష్టితో కొత్తపార్టీసామాజిక ఆర్థిక ప్రాతిపదికను రూపొందించగలదని ఆయన చెప్పారు.

ప్రజాస్వామిక సుస్థిరతకోసం రెండు పార్టీల వ్యవస్థను ఏర్పరచడానికి ఇది మొదటిమెట్టుఅని వెంటనే అద్భుతమైన ఫలితాలు కలుగుతాయనుకోరాదని ఆయన అన్నారు.

శ్రీ కరుణానిధితో తన సమావేశం గురించి మాట్లాడుతూ, బలమైన ప్రత్యామ్నాయ పార్టీ స్థాపనకు తొలిచర్యగా, ఫెడరల్ తరహాలో పార్టీ వ్యవస్థ ఉండాలని తమిళనాడు ముఖ్యమంత్రి అభిప్రాయంగా శ్రీ పట్నాయక్ చెప్పారు.

శ్రీ కరుణానిధికి బలమైన ప్రత్యామ్నాయ పార్టీస్థాపనకై కృషి చేస్తున్న వారికి ఈ క్రింది అంశాలపై సమానాశయాలు కలవని శ్రీ పట్నాయక్ చెప్పారు. అవి ఆర్థిక, రాజకీయ అధికారాల వికేంద్రీకరణ, కులవ్యవస్థను రద్దు చెయ్యడం, సమాజంలో బలహీనవర్గాల వారి అభ్యున్నతికోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించడం.

తాను శ్రీ కామరాజ్‌నుకూడా కలసుకోదలచానని, అయితే ఆయన ప్రస్తుతం మద్రాసులో లేనందున సాధ్యం కాలేదని శ్రీ పట్నాయక్ తెలిపారు.

శ్రీ కరుణానిధి, అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్‌లు తిరిగి ఐక్యమైనట్టయితే తమిళనాడుకు ప్రయోజనం కలుగుతుందని ఒక విలేకరి ప్రశ్నకు జవాబుగా శ్రీ పట్నాయక్ అన్నారు.

సింధ్‌లో యూనివర్సిటీలు కాలేజీల మూసివేత

న్యూఢిల్లీ జూన్, 6 (పి.టి ఐ)

కరాచీ విశ్వవిద్యాలయాన్ని సింధ్‌విశ్వవిద్యాలయాన్ని, వాటి అనుబంధ కళాశాలలను వేసవి సెలవులకోసం నిర్ణీత తేదీకన్న ముందుగా రేపటిమండి మూసివేస్తున్నట్టు పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది

వేసవి సెలవుల తేదీని ఎందుకు మార్చవలసివచ్చినదో రేడియో ప్రకటనలో తెలుపలేదు కాని ఇరువర్గాలమధ్య ఘర్షణల ఫలితంగా ఏర్పడ్డ అశాంతిదృష్ట్యా ప్రభుత్వం ఈ చర్యకైకొన్నదని విశ్వసిస్తున్నారు.

పెషావర్ విశ్వవిద్యాలయాన్ని, అనుబంధ కళాశాలలను నిన్నటిమండి మూసివేశారు.

పేరుభొట్లపాలెం కాలువ కేసులో ముగ్గురుసాక్షుల విచారణకు సమ్మతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6

పేరుభొట్లపాలెం లోతుకాలువ తవ్వకం కేసును విచారిస్తున్న జస్టిస్ అల్లాడి కుప్పుస్వామి మరో ముగ్గురు సాక్షుల విచారణకై పెట్టుకున్న దరఖాస్తును నేడు అంగీకరించారు. విధాన సభలో కమ్యూనిస్టు నాయకుడు వి. శ్రీకృష్ణ ఈ దరఖాస్తును పెట్టుకున్నారు. శ్రీకృష్ణ పెట్టుకున్న మొత్తం మూడు దరఖాస్తులలో న్యాయమూర్తి రెంటిని అంగీకరించారు. మూడవ దానికై తీర్పును ఇవ్వవలసి ఉన్నది.

అటవీ ఉత్పత్తుల సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 6 (పి.టి ఐ)

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రరహా అటవీ ఉత్పత్తుల సవరణబిల్లును రాష్ట్రపతి ఆమోదించారు.

ఈ బిల్లు వీరి ఆకులను పదును చేయడాన్ని క్రమబద్ధం చేస్తున్నది.

టాంక్ బండ్ దిగువ 2 వేల వాటాలుకల గృహాల నిర్మాణం

జీవిత బీమా కార్పొరేషన్ పథకంపై మేనేజింగ్ డైరెక్టర్ మెహతా ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6

టాంక్ బండ్ దిగువ ప్రాంతంలో దాదాపు మూడు నాలుగు కోట్ల వ్యయంతో జీవిత బీమా కార్పొరేషన్ రెండు వేల వాటాలు గల ఇండ్లను నిర్మించబోతున్నది.

జీవిత బీమా కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. ఎం. మెహతా ఈ సంవత్సరాంతంలోగా భవనాల నిర్మాణం పూర్తి కాగలదని పత్రికా విలేకరులకు తెలిపారు.

ఈ భవనాల నిర్మాణానికి 40 ఎకరాల స్థలాన్ని సేకరించారు. ఇంకా అవసరమైతే మరికొంత స్థలాన్ని సేకరిస్తారు. గృహ వసతి కల్పనలో జీవిత బీమా కార్పొరేషన్ ప్రధాన పాత్రనువహిస్తున్నదని, సామాన్య ప్రజలకై ఇండ్లనునిర్మించే కార్యక్రమాన్ని చేపట్టినదని, బొంబాయి బెంగుళూరులతో పాటు హైదరాబాద్‌లో కూడా ఇండ్లను నిర్మించుతున్నామని మెహతా వివరించారు.

ఈ మూడు నగరాలలో ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిచేసిన తర్వాత ఈ అనుభవాన్ని బట్టి మిగతా పట్టణాలలో కూడా ఇండ్ల నిర్మాణాన్ని ఈ కార్పొరేషన్ చేపట్టుతుంది.

గన్‌ఫౌండరీలో నిర్మించిన జీవితబీమా కార్పొరేషన్ సిబ్బంది గృహాలకు శ్రీమెహతా నేడు ప్రారంభోత్సవం చేశారు. ఇక్కడ కట్టిన రెండస్తుల భవనాలలో 48 వాటాలున్నాయి.

జీవితబీమాకార్పొరేషన్ నిర్మించే భవనాలను జీవితబీమా పాలసీలుకల వారికే అలాట్ చేస్తారు.

మెట్యూట్టుకులాల ఆర్థిక కార్పొరేషన్‌కు జీవితబీమాకార్పొరేషన్ పదికోట్ల రూపాయల రుణాన్ని ఇచ్చింది.

సోవియెట్ నాయకులతో దావూద్ చర్చలు

మాస్కో, జూన్ 6 (పిటిఐ)

ఫక్తున్స్, బలూచీలపట్ల పాకిస్తాన్‌అనుసరిస్తున్న విధానం ఆ ప్రాంతంలో శాంతి స్థిరత్వాలకు ప్రమాదహేతువుగా ఉన్నదని ఇక్కడికి వచ్చిన ఆఫ్ఘాన్ ప్రధాని మహ్మద్ దావూద్ సోవియెట్ నాయకులకు తెలిపారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు లయోనిడ్ బ్రెజ్నేవ్‌తో నిన్న దావూద్ చర్చలు జరిపారు. ఆఫ్ఘాన్ ప్రధాని జరిపిన మొదటి విడత చర్చలలో బ్రెజ్నేవ్, సోవియట్ అధ్యక్షులు పొద్గోర్నీ ప్రధాని కొసిగిన్, విదేశాంగమంత్రి గ్రోమికో పాల్గొన్నారు.

పాకిస్తాన్‌తో సంబంధాలు మెరుగుపరచుకొనడంలో ఫక్తూన్ బలూచీల సమస్య ప్రధాన అవరోధంగా ఉన్నదని ఆఫ్ఘాన్ ప్రధాని తెలిపారు.

రాజేశ్వరరావుకు 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' బిరుదు ప్రదానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు 60 వ జన్మదినోత్సవం సందర్భంగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటి "ఆర్డర్ ఆఫ్ లెనిన్" బిరుదు ప్రదానం చేసారు.

కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రశాఖ కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేడొక పత్రికా ప్రకటన ద్వారా యీ విషయం ప్రకటించారు.

కమ్యూనిస్టుపార్టీకి శ్రేయోభిలాషులకు ఇది గొప్ప గౌరవమని గర్వకారణమని శ్రీ సత్యనారాయణ అన్నారు.

ఈసంతోషదాయకమైనదినాన కామ్రేడు చండరికి కమ్యూనిస్టు పార్టీ శుభాకాంక్షలందచేస్తున్నదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీకి ప్రపంచంలోసోషలిజమ్‌విజయానికి నిరంతరంగా కృషిచేయ గలమని సిద్ధాంతాలకు కట్టుబడి ఉండగలమని హామీ ఇస్తున్నదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

గోవిందదాస్ ఫ్రాఫ్ నిరాహార దీక్ష విరమణ

బొరంగాబాద్, జూన్ 6 (పి.టి.ఐ)

మరాట్వాడా జనతావికాస కృతి సమితి అధ్యక్షుడు శ్రీ గోవిందదాస్ ఫ్రాఫ్ తమ నిరవధిక నిరాహార దీక్షను మూడవ రోజైన నేడు విరమించారు. మరాట్వాడా విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సెలర్ శ్రీ ఆర్. పి. నాథ్ ఆయనకు పండ్లరసం ఇచ్చారు.

విద్యార్థుల కోర్కెలను అంగీకరిస్తున్నట్టు శ్రీ నాథ్ అంతకు ముందు ప్రకటించారు.

విద్యార్థుల కోర్కెకు అనుగుణంగా పరీక్షలను జూలై నాలుగవ తేదీకి వాయిదా వేయాలనీ, రెండు, మూడు పాఠ్య విషయాలల్లో తప్పిన విద్యార్థులుతదుపరి సంవత్సర తరగతుల్లో హాజరు కావడానికి అనుమతించాలని నిర్ణయం గైకొన్నట్టు శ్రీ నాథ్ ప్రకటించారు.

వనస్పతి కంట్రోల్ రద్దు ప్రసక్తేలేదు

కేంద్ర మంత్రి ఫక్రుద్దీన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 6 (పి.టి.ఐ)

వనస్పతి ధరలపై గల కంట్రోలు తొలగించడం ప్రస్తుతం సాధ్యం కాదని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు. వనస్పతి ఉత్పత్తిని పెంచే అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ, ఈ విషయమై ప్రభుత్వ నిర్ణయాన్ని త్వరలో ప్రకటిస్తామనీ ఆయన చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలు చెప్పడానికి ఆయన నిరాకరించారు.

ధాన్యం సేకరణ ఈ సంవత్సరం ఇదివర కెన్నడూ లేనంతగా 38 లక్షల టన్నులకు పెరిగిందనీ, సెప్టెంబరులో కొత్త వరి ధాన్యం వచ్చేలోగా మరి రెండు లక్షల ధాన్యాన్ని సేకరించే వీలుంటుందనీ గత సంవత్సరం ధాన్యం సేకరణ 27 లక్షల టన్నులు మాత్రమే ఉందనీ ఆయన పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

చండీగఢ్:—

వనస్పతి ఫ్యాక్టరీలు తమ ఉత్పాదన శక్తిలో 75 శాతం ఉత్పత్తిని సాధిస్తామని హామీ ఇచ్చిన పక్షంలో వనస్పతి ధరపై కంట్రోలు తొలగించాలని పంజాబు ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

ఈ సందర్భంగా పంజాబ్ ఆహార, పౌర సరఫరాల మంత్రి శ్రీ గురుదర్శన సింతాగ్ పత్రికా ప్రతినిధులతోమాట్లాడుతూ ఉత్పాదన శక్తిలో 75 శాతం ఉత్పత్తిని సాధించడానికి హామీ ఇచ్చినప్పటికీ అంత మేరకు ఉత్పత్తి జూపలేని వనస్పతి ఫ్యాక్టరీలకు లైసెన్సులు రద్దు చేయాలని అన్నారు.

దేశంలోని వనస్పతి ఫ్యాక్టరీల ఉత్పాదనశక్తి నెలకు 15 లక్షల టన్నులు కాగా 6 లేక 7 లక్షల టన్నులు మాత్రమే దేశంలో అవసరం అవుతున్నదనీ, ఉత్పాదన శక్తిలో 75 శాతం ఉత్పత్తి సాధించిన పక్షంలో పరిస్థితి ఎంతో మెరుగవుతుందని ఆయన అన్నారు.

పి.యు.సి. ప్రాక్టికల్ పరీక్షలు

హైదరాబాద్, జూన్ 6

ఉస్మానియా పి.యు.సి. సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు పరీక్షాకేంద్రాల ప్రిన్సిపాల్స్ ఆయా కాలేజీలలోనే నిర్వహిస్తారనీ, అందుకు సంబంధించిన వివరాలు ప్రిన్సిపాల్స్ నుండియే లభిస్తాయనీ ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షా విభాగం అధికారి తెలియజేశారు.

బొలారంలో ఇంటర్ పరీక్ష బహిష్కరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జూన్ 6

బొలారం జూనియర్ కాలేజీలో నిన్న ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ రెండవ పేపరుకు హాజరైన విద్యార్థులు పరీక్షలు బహిష్కరించి వెళ్లిపోయారు.

కాపీకొట్టేందుకు కాగితాలమైనాజేబులలో పెట్టుకొని వచ్చారేమోననే అనుమానంతో ప్రిన్సిపాల్ వారిజేబులను పరీక్షించినందుకు నిరసనగా కొందరు విద్యార్థులు ఆన్సర్ పేపర్లనుచింపి బయటకు వెళ్లిపోయారు. వారి ఒత్తిడివల్ల మిగతావిద్యార్థులు ఆ పరీక్షను బహిష్కరించవలసి వచ్చింది.

ఈ సందర్భంగా కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు కంటోన్మెంట్‌బోర్డు వైస్ ప్రెసిడెంట్ శ్రీ బి. ఎస్. వెంకటస్వామిని కలుసుకొని బొలారం జూనియర్ కాలేజీ విద్యార్థులు బహిష్కరించిన ఆ పేపరులో మరోపరీక్ష నిర్వహించేందుకై విద్యాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేయవలసిందిగా కోరారు.

కిరోసిన్ డీలర్ల, వ్యాపారసంస్థలపై దాడి

హైదరాబాద్, జూన్ 6

అనంతపురం జిల్లా గుంతకల్లులో జూన్ 3న నిఘా విభాగం వారు మూడు కిరోసిన్ డీలర్ల వ్యాపార ఆవరణలపై దాడిచేసి, వివిధ నిబంధనల అతిక్రమణల క్రింద రు 2516 ల విలువచేసే 2105 లీటర్ల కిరోసిన్, 100 లీటర్ల డీజల్ ఆయిల్, 198 లీటర్ల కూ9డ్ ఆయిల్ జప్తుచేశారు. డీలర్లు ఖాజామొహిద్దీన్ అబ్దుల్లామహమ్మద్ షఫీ, జి. నడీకు సాహెబులను అరెస్టుచేసి గుంతకల్లు ఒకటవటౌన్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేసారు.

నెల్లూరుకు చెందిన దొంగరవాణా నిరోధక బృందం వారు జూన్ 1న నెల్లూరు జిల్లా వెంకటగిరి సమీపంలో చిత్తూరు జిల్లాకు అక్రమంగా రు. 25,000 ల విలువచేసే 200 బస్తాల ఎరువులనురవాణా చేస్తున్న రెండు లారీలను ఎరువులతోసహా జప్తుచేశారు, లారీ డ్రైవర్లను అరెస్టుచేసి వెంకటగిరి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

దొంగ రవాణా నిరోధానికి ఆంతరంగిక భద్రతా చట్టం

మంత్రి కె. ఆర్. గణేశ్ అభిప్రాయం

అహ్మదాబాద్, జూన్ 6 [పి.టి.ఐ]

అక్రమ రవాణా వ్యాపార నిరోధానికి, ఈ వ్యాపారానికి ఆర్థికంగా తోడ్పడేవారిని శిక్షించడానికి ఆంతరంగిక భద్రతా చట్టాన్ని ఉపయోగించడం అవసరమని తాము భావిస్తున్నామని లేనితీరులో అక్రమ రవాణా నిరోధం అసాధ్యం కాగలదని కేంద్ర మంత్రి కె. ఆర్. గణేశ్ ఇక్కడ పేర్కొన్నారు.

అక్రమరవాణాదారులను శిక్షించడానికై ఈ చట్టంలో కొన్ని మార్పులు చేయాలని లా కమిషన్ సూచించినట్టు ఆయన పత్రికా విలేకరులకు తెలిపారు.

సోవియెట్ నాయకులతో దావూద్ చర్చలు

మాస్కో, జూన్ 6 (పిటిఐ)

ఫక్తున్స్, బలూచీలపట్ల పాకిస్తాన్‌అనుసరిస్తున్న విధానం ఆ ప్రాంతంలో శాంతి స్థిరత్వాలకు ప్రమాదహేతువుగా ఉన్నదని ఇక్కడికి వచ్చిన ఆఫ్ఘాన్ ప్రధాని మహ్మద్ దావూద్ సోవియెట్ నాయకులకు తెలిపారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు లయోనిడ్ బ్రెజ్నేవ్‌తో నిన్న దావూద్ చర్చలు జరిపారు. ఆఫ్ఘాన్ ప్రధాని జరిపిన మొదటి విడత చర్చలలో బ్రెజ్నేవ్, సోవియట్ అధ్యక్షులు పొద్గోర్నీ ప్రధాని కొసిగిన్, విదేశాంగమంత్రి గ్రోమికో పాల్గొన్నారు.

పాకిస్తాన్‌తో సంబంధాలు మెరుగుపరచుకొనడంలో ఫక్తూన్ బలూచీల సమస్య ప్రధాన అవరోధంగా ఉన్నదని ఆఫ్ఘాన్ ప్రధాని తెలిపారు.

ఎన్నడూ లేనంతగా 1973-74 లో ధరల పెరుగుదల

న్యూఢిల్లీ, జూన్ 6 (పి. టి. ఐ)

1973–74 లో టోకు ధరల సూచి గత సంవత్సర స్థాయిపై 22.7 శాతం పెరిగింది. ఈ పెరుగుదల గడచిన సంవత్సరాల కన్నా అత్యధికంగా ఉన్నది.

1972–73లో టోకు ధరల సూచి 1970–71 స్థాయిపై 9.9 శాతం పెరిగింది. 1973–74లో టోకు ధరల సూచి నెలసరి పెరుగుదల రేటు 1.9 శాతం ఉన్నది. ఒక్క సెప్టెంబర్ నెలలో మాత్రం 0.3 శాతం మాత్రమే పెరుగుదల కలదు.

భారత సహాయానికి భూటాన్‌రాజు ప్రశంస

ఉభయదేశాల మధ్య సంబంధాలు స్నేహపూర్వకంగా ఉన్నట్లు వివరణ

తింపు, జూన్, 6 (పి.టి.ఐ)

భారతదేశంతో తమ దేశానికి స్నేహపూర్వకమైన సంబంధాలున్నాయనీ, తమ దేశానికి సహాయం చేయడంలో నిజాయితీతో వ్యవహరిస్తున్నదనీ భూటాన్‌రాజు జిగ్మిసింఘి వాంగ్‌చుక్ అన్నారు.

భారతీయ, విదేశీ పత్రికావిలేకరులతో నిన్నసాయంత్రం తమరాజ సౌధంలో ఇష్టాగోష్ఠి జరుపుతూ ఆయన పై విధంగా అన్నారు. ఈ సంబంధాలు ఈ విధంగా కొనసాగినంతకాలం తనకేమీ ఆక్షేపణ లేదని ఆయన అన్నారు

ఈ రాజ్యం విషయంలో అత్యమితంగా కాంక్షించేదేమిటని ప్రశ్నించగా, స్వయం పోషకత్వం, భూటాన్ స్వేచ్ఛా, సార్వభౌమ్యాల పరిరక్షణతధ్యేయం కాగలదని రాజు వాంగ్‌చుక్ అన్నారు.

భారతదేశంతో తమ దేశానికిగల సంధి ప్రస్తుతం సంతృప్తికరమని ఆయన అన్నారు.

18 సంవత్సరాలైనా నిండకపోయినా, విలేకరుల ప్రశ్నలకు ఆయన ఎంతో చురుకుగా, హుందాగా జవాబిచ్చారు.

చైనావిషయం ప్రస్తావనరాగా ఉత్తరాన తమ పొరుగుదేశంతో సంబంధాలు ఇంతవరకు స్నేహపూర్వకంగానే ఉంటూ వచ్చాయనీ, ఉభయదేశాలమధ్యసరిహద్దులో కొంతభాగం ఇంకా నిర్ధారణ కావలసిఉన్నదనీ, అయినా దానివల్ల సమస్యలేమీ ఉత్పన్నం కాలేదనీ, ఇంతవరకు ఆందోళన పడవలసినదేమీలేదనీ ఆయన అన్నారు.

విదేశాలలో దౌత్యకార్యాలయాలను విస్తృత పరచదలుచుకున్నారాఅని ప్రశ్నించగా, మరింతగా విదేశీమారకద్రవ్యం అందుబాటులోకివచ్చిన పిమ్మట ఆ విషయం ఆలోచించగలనని ఆయన అన్నారు.

ఈ సంవత్సరంలోభారత, బంగ్లాదేశాలు సందర్శింతదలుచుకొన్నాననీ. అయితే తేదీలింకా నిర్ణయం కాలేదనీ ఆయన అన్నారు.

గత మార్చిలో జరిగిన కుట్రకు రాజకీయ ప్రేరణ లేమైనా ఉన్నాయా అని ప్రశ్నించగా, దానినెదుర్కోవడంలో భారతదేశం తోడ్పడిందని ఆయన అన్నారు.

కుట్రలో దలైలామా సోదరునికి ప్రమేయం

భూటాన్‌రాజును హత్యచేయడానికి గత మార్చిలో జరిగిన కుట్రలో విదేశీ ప్రమేయం లేదని హోమ్‌మంత్రి తామ్‌జీభాగర్ అన్నారు.

అయితే దలైలామా సోదరుడు గ్యాలో థోండప్‌కు కుట్రతో సంబంధం ఉన్నట్టు ఆయన వ్యక్తంచేశారు.

కుట్రపై దర్యాప్తు జరపడంతోసహా అన్నివిధాలా భూటాన్‌కు సహాయంచేస్తున్న భారతదేశానికి దానితో ప్రమేయం ఉంటుందనుకోవడానికి హేతువేమీలేదని ఆయన అన్నారు.

రాజరికానికి, సాంప్రదాయికమైన సంస్థలకు ప్రజల అండదండలుండటమే కుట్ర వైఫల్యానికి కారణమని ఆయన అన్నారు.

1964లో జిగ్మిడోర్జి హత్య, ఆ తదుపరి రాజ్యానికివచ్చిన అదినేతపై హత్యాయత్నాల అవశేషాలు ఈ కుట్రకు దారి తీసి ఉండవచ్చునని ఆయన అన్నారు.

భూటాన్ శాసనాల ప్రకారం రాజు ఖజుబంధాసే అడగేట్లు సైతం సింహాసనాన్ని అధిష్ఠించ వచ్చునని అయిన అన్నారు.

ఈ కుట్రలాంటి దేశద్రోహ చర్యలకు శిక్ష మరణదండనేనని ఆయన పేర్కొన్నారు.

వరంగల్ జిల్లాలో తీవ్రవాది కాల్చివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6

వరంగల్‌జిల్లా రామప్పూర్ అడవి ప్రాంతంలో పోలీసులు తీవ్రవాదులమధ్య నిన్నజరిగిన కాల్పులలో ఒక తీవ్రవాది మర

పంచాంగం

శుక్రవారం, జూన్ 7

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సర జ్యేష్ఠ కృష్ణ విదియ ఉదయం గం. 7–07 నిల వరకు తదుపరి తదియ పూర్వాషాఢ రాత్రి గం. 8.40 నిల వరకు తర్వాత ఉత్తరాషాఢ వర్జ్యం ఉదయం గం. 11–38 నిల నుండి మధ్యాహ్నం గం. 1–28 నిల వరకు.

దిన మంతయు సర్వసాధారణముగా శుభము.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ, పయాణములకూ, ఉద్యోగ పయత్నములకూ, గృహవసతి యందు మార్పులకూ శుభము

మధ్యాహ్న సాయంసమయములు క్రీడా రంగ సంబంధ విషయములకూ బహిరంగ సభలకూ శుభము.

వ్యాపార రంగము:– వండి బంగారములు స్థాకులు షేర్ల ధర పెరుగును. నూనెలు, నూనెగింజలు, పత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, జూన్ 7

సందేహ నివృత్తి

రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఉద్భవించిన చిన్న సందేహంపై సుప్రీమ్‌కోర్టు తన అభిప్రాయాన్ని వెలువరిస్తూ సందేహనివృత్తిచేసింది:—సలహా పూర్వకమైన అభిప్రాయాన్ని ప్రకటించింది:- అంకురించిన ధర్మసందేహం ఇంతటితో తీరిపోయింది:- కొత్త రాష్ట్రపతి ఎన్నిక రాజ్యాంగ నియమావళి ప్రకారం యథారీతిగా జరుగుతుంది:— అసలు ధర్మసందేహానికి తావు వచ్చేదేరాదు; కాని రద్దు అయిన గుజరాత్ అసెంబ్లీ మూలాన ఒక ధర్మ మీమాంస అంకురించింది:— ఒక రాష్ట్ర అసెంబ్లీ కాని కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలుగాని రద్దు అయిన పరిస్థితుల్లో రాష్ట్రపతి ఎన్నిక జరుపడం రాజ్యాంగరీత్యాసమర్థనీయమా? అలాంటి ఎన్నిక చెల్లుతుందా? అదీ ప్రశ్న:— రాజ్యాంగ నిబంధనల ధర్మసూక్ష్మాల రాపిడి న్యాయశాస్త్రకోవిదులకు మినహా అన్యులకు అంతగా అంతుబట్టదు:—

రాజ్యాంగ సంబంధమైన పెద్ద సందేహాలు వచ్చినప్పుడు సలహాపూర్వకమైన అభిప్రాయాన్ని ఇవ్వవలసిందని సుప్రీమ్‌కోర్టును రాష్ట్రపతి కోరుతారు:— పదజాలంలో తేడా మినహా సుప్రీమ్‌కోర్టు ఇచ్చే అభిప్రాయం విధిగా అమలు జరుపవలసిన తీర్పువంటిదే:— సుప్రీమ్‌కోర్టు నిన్న వెలువరించిన అభిప్రాయం ప్రకారం గుజరాత్‌లో ప్రస్తుతం అసెంబ్లీ లేనప్పటికీ రాష్ట్రపతి ఎన్నిక నిరాటంకంగా జరుపవచ్చును:— అది రాజ్యాంగరీత్యా చెల్లుతుంది:— అంతేకాదు, విధిగా జరిపితీరాలని సుప్రీమ్‌కోర్టు అభిప్రాయపడింది:— ప్రస్తుత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిగారి అయిదేళ్ల పదవీకాలం ఆగస్టు 24వ తేదీతో ముగుస్తుంది:- రాజ్యాంగ నిబంధనల ప్రకారం అనాటికి క్రొత్త రాష్ట్రపతి ఎన్నిక పూర్తియై ఆ రోజున ప్రమాణస్వీకారం చేయాలి:- రాష్ట్రపతి పదవీకాలాన్ని పొడిగించడానికి వీల్లేదు:- ఒకవేళ అసాధారణ పరిస్థితులు ఏర్పడి పార్లమెంటుకూడా రద్దుఅయి ఎన్నిక జరుపడానికి వీలులేనప్పుడు ఏంచేయాలి? అనే మీమాంస వచ్చింది:- దానికి సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తులు ప్రస్తుతం సమాధానం చెప్పలేదు:- వింత పరిస్థితులను ముందుగానే ఊహించుకోవడం అవసరమనీ ప్రస్తుతం ఎదురైన సమస్యను పరిష్కరించుకోడమే ముఖ్యమనీ సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు:-పూర్తిగా అన్ని రాష్ట్ర అసెంబ్లీలూ ఎన్నిక సమయంలో ఉండితీరాలని రాజ్యాంగంలో ఇదమిత్థంగాలేదు:- ఎన్నిక సమయానికి లభ్యంలో ఉన్న వోటర్లతో రాష్ట్రపతి ఎన్నిక జరిపించాలి:- రాష్ట్రపతి పదవీకాలం పొడిగించడానికి అనువైన నిబంధనలు రాజ్యాంగంలో ఎక్కడాలేవు:- అందువలన పొడిగించకూడదనే రాజ్యాంగ రచయితల అభిప్రాయమని సుప్రీమ్‌కోర్టుభాష్యం:- ఒక రాష్ట్రంలోగాని కొన్ని రాష్ట్రాల్లోగాని అసెంబ్లీలేనంత మాత్రాన రాష్ట్రపతి ఎన్నికకు వోటర్ల సమగ్రత్వం లోపించదు:- రాష్ట్రపతి పదవీకాలాన్ని రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించింది:- గడువుతీరేలోగా కొత్త రాష్ట్రపతి ఎన్నిక జరిగి తీరాలనికూడా స్పష్టంగా పేర్కొంది:- దీనివలన ఎన్నిక జరిపించి తీరాలని సుప్రీమ్‌కోర్టు అభిప్రాయం:-

సమస్య మంచువలె విడిపోయింది:— సందేహాలకూ, అభ్యంతరాలకూ ఇక తావు లేదు:- కేంద్రప్రభుత్వం రాష్ట్రపతి ద్వారా సుప్రీమ్‌కోర్టు అభిప్రాయాన్ని కోరడం మంచిదే అయింది:- అలా కాకుండాప్రతిపక్షాల వారి అభ్యంతరాన్ని త్రోసిపుచ్చి, సందేహ నివృత్తి చేయకుండా ఎన్నిక జరిపితే పాలకుల ఉద్దేశాన్ని ప్రతిపక్షాలు గట్టిగా శంకించడానికి, అలా ప్రచారం చేయడానికి అవకాశం ఉండేది:— ఇప్పుడు కేంద్ర ప్రభుత్వానికి దురుద్దేశాలు అంటగట్టడానికి వీల్లేదు:- గుజరాత్ అసెంబ్లీకి జనరల్ ఎన్నికలు జరిగేవరకూ రాష్ట్రపతి ఎన్నిక నిలుపుచేయటం కుదరదు:— అవ్యవధిలో గుజరాత్ ఎన్నికలు జరిపించడం అంతకంటే అసాధ్యం:— ఈ చిక్కుముడిని సుప్రీమ్‌కోర్టు విప్పేసింది గనుక కేంద్ర ఎన్నికల కమిషన్ రాష్ట్రపతి ఎన్నికకు నిరాటంకంగా ఏర్పాట్లు చేసుకోవచ్చును:— గిరిగారి పదవీకాలం ఇంకా దాదాపు 12 వారాలు మాత్రమే ఉంది:— అంచేతకొత్త రాష్ట్రపతి ఎన్నికకు సన్నాహాలు త్వరలోనే ప్రారంభమవుతాయి:—

నగరంలో కలరా నిరోధానికి చర్యలు

హైదరాబాద్, జూన్ 6

నగరంలో కొన్ని ప్రాంతాలలో కలరా వ్యాధి పోకినట్లు తెలియవచ్చినందువల్ల ఆ వ్యాధి నిరోధానికై మున్సిపల్ కార్పొరేషన్ తగుచర్యలు తీసుకుంటున్నదనీ, కలరా నిర్ధోధక టీకాలు వేయడానికి 14, 13, 23, 18, 7, 19, 9 నంబర్ల వార్డులలోనూ యాకుత్‌పురాలోని ఇండిగేటెడ్ హెల్త్ సెంటర్ ముషీరాబాద్‌లోని కమ్యూనిటీ హాల్‌లోనూ, కుమ్మరిగూడా డిస్పెన్సరీలోనూ తగు ఏర్పాట్లు చేసిందనీ, ఆ కేంద్రాలలో ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటలవరకు కలరా నిరోధక టీకాలు వేస్తారనీ గత 6 నెలల కాలములో టీకాలు వేయించుకొననివారు యిప్పుడు వెంటనే కలరా నిరోధక టీకాలు వేయించుకోవడం అవసరమనీ. మున్సిపల్ కార్పొరేషన్ పారసంబంధాల అధికారి తెలియచేశారు

ఫిగుల పండినపళ్ళు, పండు కోసిన ముక్కలూ బజార్లలో అమ్మకుండానూ తినుబండారాలు అమ్మేస్థలాలవద్ద అపరిశుభ్రత ఏర్పడకుండానూ కార్పొరేషన్ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నదని కూడా ఆయన తెలియచేసారు.

జల మార్గాలపై బొగ్గు రవాణాకు పథకం

న్యూఢిల్లీ, జూన్ 6 (పి.టి.ఐ)

బొగ్గురవాణా అవసరాలను తీర్చడానికై బంగ్లాదేశ్‌లోని రాజ షాహీ నుండి అలహాబాద్ జలమార్గాలపై రవాణా సదుపాయాలను అభివృద్ధిచేసే పథకం అమలుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

నౌకా రవాణా మంత్రిత్వశాఖ సమకూర్చిన నిధులకు అదనంగా మరి రెండు కోట్ల రూపాయలను గనులు, ఉక్కు పరిశ్రమమంత్రిత్వశాఖ కేటాయించింది.

రవాణాశాఖమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ, గనులు, ఉక్కుపరిశ్రమమంత్రి శ్రీ కె.డి. మాలవీయ పాల్గొన్న ఉన్నతాధికార స్థాయి సమావేశంలో ఈ నిర్ణయం గైకొన్నది.

జోగిపేట యువజన కాంగ్రెస్ కార్యవర్గం

జోగిపేట జూన్ 6

జోగిపేట యువజన కాంగ్రెస్ సభ్యులు నిన్న సమావేశమై ఈ క్రింది వారిని పట్టణ యువజన కాంగ్రెస్ కార్యనిర్వహకులుగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు శ్రీ బండారు గాలయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ అయ్యప్పగంగయ్య, కార్యదర్శి శ్రీ కె. రామలింగం, సహాయ కార్యదర్శి: శ్రీ అంబటి రాములు. కోశాధికారి శ్రీ పి. రామచంద్రయ్య.

కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు కె. లక్ష్మయ్య, ఎన్. కిష్టారెడ్డి, జె. మల్లయ్య, పి. గంగారామ్, పి. విఠల్, బి. పోచయ్య, కె. మల్లయ్య, ఎ. ఆశయ్య, ఎన్. శంకరయ్య, పి. కిష్టారెడ్డి.

1977 నాటికి విద్యుదుత్పత్తి జరగడానికి శ్రీశైలంప్రాజెక్టుకు అదనంగా 5.49 కోట్లు అవసరం

కర్నూలు, జూన్ 6 (పి.టి.ఐ.)

శ్రీశైలం ప్రాజెక్టులో అనుకున్న ప్రకారం 1977లో మొదట జెనరేటర్ విద్యుత్శక్తి ఉత్పత్తి చేయడం ప్రారంభించాలంటే వర్తమాన ఆర్థికసంవత్సరంలో మరో 5 పాయింట్ 49 కోట్ల రూపాయలు అవసరమవుతాయని ముఖ్యమంత్రికి సమర్పించిన ఒక నోటులో ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఆర్. యల్. రాజు సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయింపు చేసిన 11 కోట్లరూపాయలలో 7 పాయింట్ 86 కోట్ల మేరకు ఇదివరకే నిర్ధారితమైన ఖర్చు ఉన్నదని ఆయన అన్నారు.

కాలా కార్యక్రమం ప్రకారం మొదటి జెనరేటింగ్ విభాగం 1977 జూన్‌లో పని ప్రారంభించాలి. రెండవది, మూడవది 1978–79 సంవత్సరాలలో పని ప్రారంభించాలి. నాలుగవది ఆరవ పంచవర్ష ప్రణాళిక ఆరంభంలో పనిప్రారంభిస్తుంది. అందుకు తగినట్టుగా స్పిల్‌వే ప్రాంతంలో డామ్ ఎత్తు ఇ.ఎల్. 800 అడుగులకు పెరుగుతుంది. నీరుపై నుండి పారని డామ్ ఎత్తును ఇయల్ 850 అడుగులకు పెరుగుతుంది. పైనుండి నీరు పారని డామ్ భాగాల ఎత్తును 1979 మార్చి నాటికి 900 అడుగుల పూర్తి ఎత్తుకు పెంచుతారు.

ప్రస్తుతపు రేట్ల ప్రకారం డామ్‌పై వ్యయం 126 కోట్లు అవుతుంది. విద్యుత్పరికరాలకు 32 పాయింట్ 40 కోట్లు, కూసేతరణకు పునరావాసానికి 12 కోట్లు ఖర్చు అవుతుంది.

నాలుగవ ప్రణాళికాంతానికి 41 కోట్ల 78 లక్షలు కట్టడాలపైన, పునాదుల త్రవ్వకంపైన, పట్టికట్ట నిర్మాణంపైన ఖర్చయింది. కృష్ణానదిపై డామ్‌కు మైలు దిగువ భాగంలో ఒక వంతెనకూడా నిర్మించారు.

డామ్ ప్రధాన భాగాన్ని రాతితోనిర్మిస్తున్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న కార్మికులను వాడుకుంటున్నారు. ఇయల్ 580 నుండి 590 అడుగులవరకు డామ్ లేచింది. 1974 ఏప్రిల్ నెలాఖరు నాటికి సొరంగ నిర్మాణం పూర్తి అయింది.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలోనే పరికరాల కొనుగోలుకు హరిద్వార్‌లోని భారత్‌భారీ విద్యుత్పరికరాల కర్మాగారానికి కోటి 80 లక్షల రూపాయలు చెల్లించారు.

చౌక ప్రాజెక్టు

నిర్మాణ వ్యయాన్ని బట్టి ఇది చాలా చౌక ప్రాజెక్టు అని ప్లానింగ్ కమిషన్ నిర్ణయించినది. ఒక కిలోవాట్ అవర్‌కు 8పాయింట్ 7 పైసల ఖర్చు వస్తుంది. తరలింపులో ఏర్పడే తరుగు చాలా తక్కువ.

ఈ డామ్ నిర్మాణం పూర్తయినతర్వాత ఏర్పడే జలాశయ విస్తీర్ణం తుంగభద్ర, కృష్ణ నదుల ప్రాంతాలలో 288 చదరపు మైళ్ల విస్తీర్ణం కలిగి ఉంటుంది. కర్నూలు మహబూబ్‌నగర్ జిల్లాలలో 113 గ్రామాలు శిథిల మనిగిపోతాయి. 14వేల మందికి పునరావాసం కల్పించవలసి ఉంటుంది.

ఎర్నాకులం-ఆల్వే పరిశ్రమల కార్మికుల సానుభూతి సమ్మె

కొచ్చిన్, జూన్ 6 (పి. టి. ఐ.)

తోషిబా అండ్ ఆనంద్ విద్యుద్దీపాల కర్మాగారం కార్మికుల సమ్మెపట్ల సానుభూతి సూచకంగా ఎర్నాకులం–ఆల్వే మండలంలోని పరిశ్రమలన్నిటిలో 90 శాతం కార్మికులు నేడు ఒక రోజు సమ్మెలో పాల్గొన్నారు.

ఐ. ఎన్. టి. యు. సి మినహా మిగిలిన కార్మిక సంఘాలన్ని నేటి సమ్మెకు పిలుపునిచ్చాయి.

బదరీనారాయణ ఆలయ పునరుద్ధరణపై వివాదం

బదరీనాథ్ గఢ్వార్, (యు.పి) జూన్ 6 [పిటిఐ]

ఆదిశంకరులు పతిష్ఠచేసిన బదరీనారాయణ ఆలయపునరుద్ధరణపై వాదోపవాదాలు ఒయల్దేరాయి.

ఆలయాన్ని ఆధునిక రీతిలో నిర్మిస్తే ఎంతో పాచీనమైన ఈ హిందూ దేవాలయ సాంస్కృతిక, చారిత్రిక పాధాన్యంపోతుందని ఆలయ నిర్వహణ పీఠులు నిర్వర్తిస్తున్న ప్రధాన అధికారులు అర్చకులు ఆందోళన చెందుతున్నారు

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆలయ కమిటి రెండేళ్ళక్రితమేఆలయాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించి ఆ బాధ్యతను పూర్తిగా బిర్లాలకు అప్పగించింది.

ఆలయ పునరుద్ధరణ కార్యక్రమంలో బిర్లాలకు సంపూర్ణస్వేచ్ఛనిస్తూ కమిటి తీర్మానించిందని ప్రస్తుత చీఫ్ విగ్నిక్యూటివ్ ఆఫీసరు అక్కడికి వెళ్ళిన పత్రికా విలేకరులకు చెప్పారు.

నూతన ఆలయ శిల్పం ఉత్తర ఖండ్ సంస్కృతిని ప్రతిబింబించదని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాసామని సర్వామోదంతో పునరుద్ధరణ పథకాన్ని ఆమోదించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెప్పామని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి. ఎస్. మెహతా అన్నారు.

ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీ రావల్ గణేశ్ నంబూదరీ విలేకరులతోమాట్లాడుతూ కేరళకు చెందిన నంబూదరీ బ్రాహ్మణుడినే ప్రధాన అర్చకుడిగా నియమించాలన్న పూర్వాచారానికి స్వస్తి చెప్పాలన్న ప్రతిపాదనను తానువ్యతిరేకిస్తున్నాననిచెప్పారు.

బదరీనారాయణ ఆలయానికిసమీపంలో "శంకరాచార్య మఠశంకు స్థాపన" సందర్భంగా ఇక్కడికి వచ్చిన జ్యోతిర్మఠం శంకరాచార్య స్వామీ స్వరూపానంద సరస్వతి ఈ వ్యవహారంపై అసంతృప్తి ప్రకటిస్తూ పునరుద్ధరణలో ఉత్తరఖండ సంప్రదాయాలకు భంగం కలుగకుండా చూడాలన్నారు.

పునరుద్ధరణ కార్యక్రమాన్నిచూస్తున్న బిర్లా ఎస్టేట్ చీఫ్ ఇంజనీర్ కొత్తప్రణాళిక ఆలయ కమిటీ సంపూర్ణామోదం ఉందనీ అంతేకాకుండా అది హిందూ దేవాలయాల సంప్రదాయాలననుసరించే సిద్ధం చేసినట్టు వండిదని అన్నారు.

ఇటీవలే ఆలయాన్ని సందర్శించిన రక్షణ ఉత్పత్తిశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ వి. సి. శుక్లా స్థానిక ప్రజల అభిప్రాయాలను అధికారులకు తెలియ జేయగలనని హామీ ఇచ్చారని కూడా చెప్తున్నారు.

సంతాన నిరోధక మాత్రలు ఉచితంగా సరఫరాకు నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 6 (పి.టి.ఐ)

సంతానానికి: సంతానానికిమధ్య వ్యవధి కావాలనుకునే వారికి గర్భనిరోధక మాత్రలను ఉచితంగా సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినది.

ఇప్పుడు మాత్రలు స్థాకుఉన్నంతవరకు ఉచితంగా సరఫరా చేస్తారు. ఆ తరువాత సబ్సిడీ ధరలకు సరఫరాచేస్తారని ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటించినది.

ఈకొత్త నిర్ణయం ప్రకారం పట్టణ కుటుంబ నియంత్రణ కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వపు సామాజిక వైద్య సేవావరకాలకుకూడా యీ కార్యక్రమాన్ని వర్తింపచేస్తారు. రైల్వేలు రక్షణదళ సిబ్బంది, ప్రభుత్వ బీమా పథకానికికూడా దీనిని వర్తింప చేస్తారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎన్. జి. ఓ.ల సంఘం

హైదరాబాద్, జూన్ 6

తెలంగాణా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ శాఖ కార్యనిర్వాహకులుగా శ్రీ క్రింది వారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు శ్రీ ఇ. హేమచందర్, కార్యదర్శి: శ్రీ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ ఖాద్రి, కోశాధికారి: శ్రీ ఎన్. యాదగిరి.

కార్యవర్గ సభ్యులు:– శ్రీయుతులు ఎన్. యాదగిరి, ఎమ్. క్రిస్టఫర్, డి. ప్రేమ సుందర్, శ్రీమతి జయశ్రీ పార్సినాథ్.

విశాఖపట్నం ఐ. ఓ. సి టాంకర్ యజమానుల సమ్మె

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 6

విశాఖపట్నం ఆయిల్ టాంకర్స్ యజమానుల సంఘం వారు పెట్రోలు, డీజిల్ ఆయిల్ రవాణాచేయడానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఇస్తున్న రేటును హెచ్చించాలని కోరుతూ గత బుధవారం నుండి సమ్మె ప్రారంభించారు. వెయ్యి లీటర్లు ఒక కిలో మీటర్ దూరం తీసుకుపోవడానికి పాతరేటు 8.5 పైసలురాష్ట్రంలోని టాంకర్లకు ఆ రేటును 11 పైసలకు పెంచడానికి ఐ,ఒ,సి. అంగీకరించింది. ఆంధ్రా–మధ్యప్రదేశ్‌టాంకర్లకువారడిగిన రేటు ఇవ్వడానికి అంగీకరించలేదు.బర్మా, కాల్టెక్స్ ఎస్సో టాంకర్ల వారుకూడా సానుభూతి సమ్మె జరిపారు.

మహబూబ్‌నగర్‌లో పురోగామివారపత్రికకు ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

మహబూబ్‌నగర్, జూన్ 6

మహబూబ్‌నగర్‌లోని ఎం. జి. ఓ. భవనంలో "పురోగామి" తెలుగు వారపత్రికను ఈ నెల 4వ తేదీన రాష్ట్ర సమాచార మంత్రి ఇబ్రాహిం అలీఅన్సారీ ఆవిష్కరించారు మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు రాష్ట్ర వాడీ గ్రామ పరిశ్రమల బోర్డు చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి సమతప్రింటర్స్ పబ్లిషర్స్‌కు పారంభోత్సవం చేశారు.

జిల్లా పత్రికలు జిల్లావార్తలకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పెద్ద దిన పత్రికలను జిల్లా పత్రికలు అనుకరించరాదని సమాచార శాఖ మంత్రి సలహా ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి సబ్‌జడ్జి మారలేటి రెడ్డి అధ్యక్షత వహించారు

తొలుత పురోగామి పత్రిక సంపాదకులు వి. బాల్‌రెడ్డి ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు.

సికిందరాబాద్‌లో హాకర్ల ప్రదర్శన

సికిందరాబాద్, జూన్ 6

సికిందరాబాద్ మెయిన్‌రోడ్‌లోని ఫుట్‌పాత్‌లనుండి హాకర్లను, వెండర్లను మున్సిపల్ అధికారులు తరిమివేస్తున్నందుకు నిరసనగా వారు నేడు సికిందరాబాద్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట ప్రదర్శనలు జరిపారు.

హాకర్ల సంఘం కార్యదర్శి శ్రీ అబూబకర్ ఈ సందర్భంగా కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీ శంకర్‌రావు దేశాయికి ఒక మెమొరాండం సమర్పిస్తూ ఫుట్‌పాత్‌లనుండి వెళ్ళగొట్టివేయడం వల్ల హాకర్లు, వెండార్లు తమ జీవనోపాధిని కోల్పోయి తిండిలేక మలమలమాడి పోతున్నారనీ, వారు తమ వ్యాపారం సాగించుకొనడానికి వీలైనా స్థలం కేటాయించాలనీ లేకుంటే ఫుట్ పాత్‌ల మీదనే వారి వ్యాపారాన్ని కొనసాగించేందుకు సమ్మతించాలనీ కోరారు.

నిజామాబాద్ జిల్లాలో 95మంది వర్క్ ఇన్స్పెక్టర్ల తొలగింపు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, జూన్ 6

జిల్లాపరిషత్ మరియు పంచాయతీ సమితులలో గత 8నుండి 15సంవత్సరాల సర్వీసుగల మొత్తం 95మంది వర్క్ ఇన్‌స్పెక్టర్లను పనులనుండి తొలగిస్తూ జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తీసుకున్నచర్యను ఖండిస్తూ ప్రభుత్వ ఉన్నతాధికారులవద్దకు తొలగింపబడ్డ ఉద్యోగులు విజ్ఞాపనపత్రాల్ని పంపుకున్నారు వీరియూనియన్ కూడా లేబర్ కమిషనర్‌కు యీ విషయం తెలుపుతూ తీసివేయడం చట్టవ్యతిరేక చర్యయని, వెంటనే వీరినందరినీ పనిలో తీసుకోవలెనని కోరింది.

ఆగస్టు 9 న ఢిల్లీలో యువజన కాంగ్రెస్ బృహత్తర ప్రదర్శన

బెంగుళూరు, జూన్ 6 [పి.టి.ఐ]

దేశంలోని యువజనుల సమస్యలపై పధానికి వినతిపత్రం సమర్పించేందుకై వచ్చే ఆగస్టు 9న ఢిల్లీలో బృహత్తరమైన ఊరేగింపు జరపగలమని అఖిల భారత యువజన కాంగ్రెస్ కమిటి కన్వీనర్, పార్లమెంటు సభ్యుడు శ్రీ పియరంజన్ దాస్‌మున్షి నేడిక్కడ పకటించారు.

ఈలోగా దేశంలో ఐదు మండలిక మహాసభలు జరుపుతామనీ, దక్షిణ మండల మహాసభ మదనులో జూలై 8, 4 తేదీలలో జరుగుతుందని ఆయన అన్నారు. ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాలముఖ్యమంత్రులు నాలుగు దక్షిణ రాష్ట్రాల పి.సి.సి. అధ్యక్షులను ఈ మహాసభలో పాల్గొనవలసిందని ఆహ్వానించగలమని ఆయన పేర్కొన్నారు.

ఈనెల 19 నుండి 25 వరకు "ఉద్యోగాల అభ్యర్థన వారం" యువజనకాంగ్రెస్ జరుపగలదని ఆయన అన్నారు.

దేశ సమస్యల పరిష్కారంలో సైద్ధాంతిక ప్రాతిపదికపై నిర్మాణాత్మకరీతులలో యువజనులను సమీకరించడమే ఈ మహాసభల నిర్వహణ ఉద్దేశమని ఆయన వివరించారు.

కాంగ్రెస్‌పార్టీ సోషలిస్టు విధానాలను అమలు జరపడానికై ఆయా సందర్భాలను బట్టికాక ఒకేసారిగా రాజ్యాంగాన్ని సమగ్రంగా సవరించాలనేదే యువజన కాంగ్రెస్ అభిప్రాయమని ఆయన అన్నారు.

ప్రభుత్వానికి రాష్ట్రటీచర్ల సమాఖ్య అల్టిమేటమ్

విశాఖపట్టణం, జూన్ 6 (పి. టి. ఐ)

వచ్చే జూలై నెల 20 లోగా ఉపాధ్యాయుల అతి ముఖ్య సమస్యలను పరిష్కరించాలనీ. లేకుంటే ప్రత్యక్ష చర్య తప్పనిసరి అవుతుందనీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యవర్గం రెండు రోజులుగా ఇక్కడ సమావేశం జరిపిన అనంతరం నేడు ప్రభుత్వానికి ఒక అల్టిమేటమ్ ఇచ్చింది.

ఎయిడెడ్ పాఠశాలలు, నిర్వహణ బాధ్యత ప్రభుత్వం స్వీకరించిన పాఠశాలల ఉపాధ్యాయులకు కొత్త జీతాల స్కేళ్లు ఏర్పాటు చేయాలనీ, హెచ్చించిన కరువు భత్యంతోసహా అన్ని విధాలైన బకాయిలు చెల్లింపు 1970 ఏప్రిల్ నుండి ఎయిడెడ్ పాఠశాలల్లోనూ మున్సిపల్ పాఠశాలల్లోనూ పని చేసే ఉపాధ్యాయులకు సక్రమంగా జీతాల చెల్లింపు 1969 ఏప్రిల్ 1కి ముందు రిటైర్ అయిన ఉపాధ్యాయులకు కనీస పెన్షన్ 50 రూపాయలుగా నిర్ణయించాలనీ ఉపాధ్యాయ సమాఖ్య కార్యవర్గం కోరినది.

పైన మన్యపై ముఖ్యమంత్రి ఏ పేర్ల జాబితా వహించక పోవడం వల్ల వచ్చే అసెంబ్లీ సమావేశాల సమయంలో ఉపాధ్యాయుల సమస్యలపై శాసనసభ్యులందరికీ మెమొరాండాలు సమర్పించాలని కూడా ఈ కార్యవర్గం నిర్ణయించింది.

ఏజన్సీ ప్రాంతాల్లో అనారోగ్యకర ప్రాంతాల్లోనూ పనిచేసే ఉపాధ్యాయులకు ఆ ప్రాంతాల్లోని ప్రభుత్వ సిబ్బందికి ఇస్తున్న సౌకర్యాలన్నీ లభింపజేయాలని కార్యవర్గం కోరింది.

రమేశన్‌కు అదనపు బాధ్యతలు

హైదరాబాద్, జూన్ 6 (పి.టి.ఐ)

రెవిన్యూశాఖ్ధ సభ్యునిగా ఉంటూనే డాక్టర్ ఎన్. రామేశన్ ఐ. ఎ. ఎస్. డాక్టర్ షహీద్‌ఖాన్ రిజైరయ్యే తేదీనుండి రాష్ట్ర పురాతత్వ మ్యూజియంల శాఖ డైరెక్టర్‌గాను వెంటనే రాష్ట్ర ప్రాచీన పత్రాలశాఖ డైరెక్టర్‌గాను అదనపు బాధ్యతలను నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది.

కాంగ్రెస్‌అభ్యర్థివిజయానికై సర్పంచుల కృషి

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జూన్ 6

ఈనెల 15వ తేదీన జరుగనున్న లెజిస్లేటివ్ కౌన్సిల్ (స్థానికసంస్థల నియోజకవర్గం) ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. లింగారెడ్డి విజయానికై స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ చక్రధరరావు, సమితి అధ్యక్షుడు శ్రీ యస్. రామచం. దారెడ్డి, సర్పంచులు సర్వశ్రీ వై. శేషగిరిరావు, రాజరెడ్డి, నారాయణ్, నరసింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణారెడ్డి, బాపురావు, గోవిందరావు తదితరులు అహోరాత్రులు కృషిచేస్తున్నారు.

దినకూలి కార్మికులకు తిరిగిపనిఇవ్వాలని రైల్వే యాజమాన్యానికి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6

పని ఇవ్వడం ఆపివేసిన దినకూలి కార్మికులనందరినీ తిరిగి పనిలోకి తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.వి. కె. చైతన్య నిన్న రైల్వే యాజమాన్యానికి విజ్ఞప్తి చేసారు.

జైలు నుండి విడుదలయిన వారు జామీను పై విడుదలైన వారిలో శిక్షపడిన వారిని తప్ప మిగతా ఉద్యోగులను డ్యూటీలోకి తీసుకోవడానికి చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సమ్మతించారనీ, ఇటీవల వారిచేసిన బదిలీ ఉత్తర్వులను రద్దు చేయడానికి కూడాఆయన అంగీకరించారనీ శ్రీ చైతన్య ఒక ప్రకటనలో తెలియ జేసారు.

అరెస్టయిన రైల్వే సిబ్బందిని విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి శ్రీ చైతన్య కృతజ్ఞతలు తెలియ జేసారు.

అమ్మనబోలు చెరువు మరమ్మతుకై అభ్యర్థన

అమ్మనబోలు జూన్ 6

నల్లగొండజిల్లా అమ్మనబోలు గ్రామం దామర చెరువు కట్టను మరమ్మతు చేయించాలని ఆ గ్రామ ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ చెరువుకట్ట శిథిలమై పోవుటవలన సరిపోయే నీరురాక. పొలాలు ఎండి పోతున్నాయి.

హుజీ మధ్యతరహా ఇరిగేషన్ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ఇటీవల ఈగ్రామానికి వచ్చిన సందర్భంలో, గ్రామ ప్రజలు ఆయనను కలసి చెరువు మరమ్మతు కావడానికి తక్షణ చర్యలు గైకొనాలని కోరారు.

జనవాక్యం

మిర్యాలగూడలో ఎమ్యూజ్ మెంటుపార్క్

ఆర్యా,

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఎంతో సశ్యశ్యామలమైన ప్రాంతం బంగారంపండించే ఈ పట్టణంలోఎమ్యూజ్ మెంటు పార్కుకు ప్రభుత్వం పర్మిట్ ఇచ్చింది. ఇప్పటి ఎమ్యూజ్‌మెంటు పార్కు స్థానిక మార్కెట్ యార్డుకు ప్రక్కలోనే ఉన్నది. అమాయకులైన కొందరు రైతులు బూదంలో వేలకు వేలు పోగొట్టుకోనున్నారు. పార్క్ లో అసభ్యకరమైన నాట్యాలు ప్రదర్శించడం కూడా జరుగుతున్నది.

ఆంధ్ర రాష్ట్రంలో పెక్కు పట్టణాలలో గల ఎమ్యూజ్‌మెంట్ పార్క్‌లను వెంటనే మూసివేయవలసినదని మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీవల్లాసుబ్బారాయుడు గత ఏప్రిల్‌లో మునిసిపల్ ఆఫీసర్లకు ఆదేశాలను ఇచ్చారు. కాని ఇప్పటి వరకు ఎట్టి చర్య గైకొనకపోవడం ఎంతో విచారకరమైన విషయం. ఇకనైనా ప్రభుత్వం జ

చైనా, భూటాన్ సరిహద్దు రేఖ నిర్ధారణకు యత్నం

తింపు, జూన్ 6 (పి.టి.ఐ.)

చైనాతో తన ఉత్తర సరిహద్దు రేఖను నిర్ధారణ చేసుకోవాలని భూటాన్ తీవ్రంగా యోచిస్తున్నదికాని ఇప్పట్లో ఈ విషయంలో ఎటువంటి చర్య తీసుకునే అవకాశం లేదు.

ఈ విషయాన్ని రాజు జిగ్మె సింగ్యే వాంగ్‌చుక్, విదేశాంగమంత్రి శ్రీ దాళా సెరింగ్ నిన్న ఈ విషయాన్ని భారతవిదేశీ పత్రికావిలేకరులలో మాట్లాడుతూ చెప్పారు.

అక్కడక్కడ ఇదే సరిహద్దు అని చెప్పడానికి వీలులేని ప్రాంతం కొంత ఉన్నదని రాజు అన్నారు. ఈ ప్రాంతాలను ఉభయ పక్షాలు పక్షవులను మేపుకోడానికి ఉపయోగిస్తుంటాయి. ఇది పెద్దఆందోళన కలిగించే సమస్యేమీకాదు. అని కూడా ఆయన అన్నారు.

చైనాతో దౌత్యసంబంధాలు ఎప్పుడు ఏర్పరచుకుంటారు. అని ప్రశ్నించగా విదేశాంగమంత్రి ఇలా అన్నారు. మాకు ఇదివరకే స్నేహసంబంధాలు ఉన్నాయి గనుక ఇప్పుడే దౌత్యసంబంధాలను ఏర్పరచుకోవలసిన అవసరంలేదని అనుకుంటున్నాము అని అన్నారు.

ఈ సమాధానం తనకు ఆశ్చర్యాన్ని కలిగించినదని ఒక విలేకరి అనగా మీరు ఏదేశానికి చెందినవారు అని విదేశాంగ మంత్రి ప్రశ్నించారు.

ఫ్రాన్స్ అని ఆయన సమాధానం చెప్పగా "మీదేశంతోకూడా మాకుఅత్యంత స్నేహపూర్వకమైన సంబంధాలు ఉన్నాయి" అని అందరినీ నవ్వించారు.

పట్టాభిషేకోత్సవానికి వచ్చిన వివిధ దేశాల ప్రతినిధులు లాంఛనప్రాయంగా రాజును కలుసుకున్నప్పుడికీ ప్రత్యేకించి ఏసమస్యపైన చర్చలుజరుపలేదని ఆయన చెప్పారు.

తెలంగాణా టీచర్ల సంఘ కార్యవర్గం

హైదరాబాద్, జూన్ 6

తెలంగాణా ఉపాధ్యాయుల కేంద్ర సంఘం సమావేశం గతనెల 28,29 తేదీలలో ఇక్కడ జరిగినది. సమావేశంలో 1974 సంవత్సరానికి కార్యవర్గసభ్యులుగా ఈ క్రిందివారిని ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు శ్రీ రామచంద్రరావు, ఉపాధ్యక్షులు శ్రీయుతులు డి. సత్యనారాయణరావు, బుచ్చిరెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీ ఎమ్. గోపాల్, కార్యదర్శులు శ్రీయుతులు జి.పి. సూర్యారావు, ఎమ్. సత్యసారాయణరావు, ధనిపాల్, క్రిస్టియా, కె. సాయిలు,రామారావు, కోశాధికారి శ్రీ ఎన్. రాధాకృష్ణరావు, కార్యవర్గసభ్యులు శ్రీయుతులు టి. ఈశ్వరయ్య, నరేందర్‌రెడ్డి.

25 న మహబూబ్‌నగర్ జిల్లా అర్చక సదస్సు

కొడంగల్ జూన్ 6

మహబూబ్‌నగర్‌లో ఈ నెల 25, 26 తేదీలలో జిల్లా అర్చక సదస్సు జరుగుతుంది.

రాష్ట్ర అర్చక సమాఖ్య కార్యదర్శి శ్రీ ఆర్. ఎన్. గోపాలకృష్ణ ఒక ప్రకటనలో ఈ విషయం తెలియజేస్తూ, రాష్ట్ర సమాఖ్య పర్యవేక్షణలో ఈ సదస్సు జరుగుతుందనీ, దేవాదాయ కమీషనర్‌ను ఈ సదస్సుకు ఆహ్వానించామనీ, తెలియజేశారు.

జిల్లాలోని అర్చకులందరు ఈ సదస్సుకు హాజరు కావాలని కోరారు.

ఆకలిబాధతో ఇంటిల్లిపాది ఆత్మహత్య

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, జూన్ 6

బోధన్ తాలూకా దూపల్లి గ్రామనివాసి శ్రీపతి దీపరి అబ్బాయి తన ముగ్గురుపిల్లలను మొదట బావిలో పడవేసి తరువాత తానుగూడా బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.

గత కొన్ని రోజులనుండి ఆర్థిక ఇబ్బందులవల్ల పూర్తి కుటుంబం పస్తు ఉంటూవచ్చిందని, తన భర్త క్షయ రోగంతో బాధపడుతున్నాడని, యీ కారణాలవల్లనే తల్లి, ముగ్గురు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసు దర్యాప్తులో వెల్లడైంది.

విశ్రాంతికై పాతక్ శ్రీనగర్‌కు రాక

శ్రీనగర్, జూన్ 6 (పి. టి. ఐ.)

కాశ్మీర్‌లో కొన్నిరోజులపాటు విశ్రాంతికై ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాతక్ నేటి ఉదయం విమానంలో ఇక్కడికి వచ్చారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా ముఖ్యమంత్రి సయ్యద్ మీర్ ఖాసిమ్, తదితర ఉన్నతాధికారులు విమానాశ్రయం వద్ద ఆయనకు స్వాగతమిచ్చారు.

ఇక్కడికి 96కిలోమీటర్ల దూరంలోని పహల్‌గాం కు ఆయన వెంటనే బయలు దేరారు.

నీటిపారుదల సమస్యలు

హైదరాబాద్ జూన్ 6

కోస్గి ఆంధ్ర ప్రజాతిక, అభివృద్ధి సంఘం అధ్యక్షుడు, శ్రీ ఆర్. దశరథ రామిరెడ్డి, జూన్ 3 న బుచ్చిరెడ్డిపాలెంలో కనిగిరి రిజర్వాయరు ఆయకట్టు దార్ల సమావేశంలో పసంగిస్తూ నిధుల కేటాయింపునకు పథకాలను ప్రభుత్వానికి సమర్పించడానికి వీలుగా నీటి పారుదల సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను గూర్చి సమగ్రమైన ప్రణాళికను రూపొందించాలని పి డబ్ల్యు. డి అధికారులను కోరారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు, శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ కనిగిరిరిజర్వాయరు ఆయకట్టు దార్ల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాల్సిందిగా అభివృద్ధి సంఘం అధ్యక్షుని కోరారు.

వెనిజులాకు ఇండియా కానుకలు

న్యూఢిల్లీ, జూన్ 6

వెనిజులాలోని భారత రాయబారి శ్రీ ఎ. ఆర్. కాకోర్కర్ ఈ నెల 8వ తేదీన భారతీయ బాలబాలికలు వేసిన 50 వర్ణచిత్రాలను వెనిజులాలో బాలల ఉత్సవాలు నిర్వహించే ఒక సంస్థకు బహూకరించారు. ఈ సంస్థ ఈ చిత్రాలను వెనిజులాలోని వివిధ బాలల సంక్షేమ కేంద్రాలకు పంపిణీ చేస్తుంది. భారత రాయబారి అంతకుముందు మే 31వ తేదీన కోణార్క్ దేవాలయంలోని శకంతాలుకు ప్రతిరూపాన్ని కార్కాస్‌లోని సాంస్కృతిక, లలితకళా జాతీయ సంస్థకు కానుకగా ఇచ్చారు. ఈ కళాఖండాన్ని ఇంతకుముందు ఇక్కడ జరిగిన భారతీయ పారిశ్రామిక ప్రదర్శనలో అలంకరణార్థం ఉపయోగించారు. ఈ సంస్థ అధ్యక్షులు ఈ కానుకను స్వీకరించి భారత రాయబారికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

మార్మగోవాపోర్ట్‌ట్రస్టు కొత్త సభ్యుల నియామకం

న్యూఢిల్లీ, జూన్ 6

మార్మగోవా రేవు నిర్వహణ వ్యవహారాల దర్శకర్తల మండలిలో కార్మికుల తరఫున శ్రీ కె. ఏ. ఖాన్, శ్రీ మోహన్ నాయర్‌లను నూతన సభ్యులుగా నియమించారు. వీరు1976, మార్చి 81వ తేదీవరకు ఈ పదవిలో ఉంటారు.

కె. రఘురామయ్య పర్యటనలో మార్పు

న్యూఢిల్లీ, జూన్ 6 (పి.టి.ఐ)

పార్లమెంటరీ వ్యవహారాల కేంద్ర మంత్రి శ్రీ కె. రఘురామయ్య లోగడ ప్రకటించినట్లుగా 7 వ తేదీ ఉదయానికి మారుగా 8 వ తేదీ రాత్రి విమానంలో హైదరాబాద్‌కు చేరుకొంటారు. మిగిలిన కార్యక్రమంలో మార్పులేదు.

సుప్రసిద్ధ జర్నలిస్టు కరాకా కాలధర్మం

బొంబాయి, జూన్ 6 (పి.టి.ఐ)

బొంబాయినుండి వెలువడే ఇంగ్లీషు వారపత్రిక "కరెంట్" మాజీ సంపాదకుడు శ్రీ డి. ఎఫ్ కరాకా గుండెపోటు వల్ల గత రాత్రి మరణించారు. ఆయన వయసు 63 సంవత్సరాలు.

శ్రీ కరాకా పూర్వం "బొంబాయి క్రానికల్" పత్రికలో పనిచేశారు.తదుపరి 24 సంవత్సరాలపాటు "కరెంట్"కు సంపాదకుడుగా ఉన్నారు. ఆయన 18 గ్రంథాలు రచించారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షాలు

మహబూబ్‌నగర్ జూన్ 6

మహబూబ్‌నగర్ జిల్లాలో వ్యవసాయ కార్యక్రమాలు నిరాటంకంగ కొనసాగుతున్నాయనీ గత నెలలలో వర్షాలు హెచ్చుగా ఉన్నాయనీ వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ బి. పిచ్చయ్య చెప్పారు.

అంతర్రాష్ట్ర టోకు వ్యాపారంలో గోధుమ గరిష్ఠ ధర 150

కేంద్ర నిర్ణయం : ఆయా ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వాలకు ధరల నిర్ణయాధికారం

న్యూఢిల్లీ, జూన్ 6 (పి.టి.ఐ)

టోకు వ్యాపారస్తుల అంతరాష్ట్ర గోధుమ వ్యాపారానికి అన్ని సుంకాలు, ఖర్చులతోసహా క్వింటాల్‌కు 150 రూపాయలు గరిష్ఠ ధరగా కేంద్రప్రభుత్వం నేడు నిర్ణయించింది.

1955 అత్యావశ్యక వస్తువులచట్టం 3వ సెక్షన్‌క్రింద గరిష్ఠ ధరను నిర్ణయిస్తూ ఈ ఉత్తర్వును ప్రభుత్వం జారీచేసింది.

తమ తమ ప్రాంతాలలో గోధుమలోకు చిల్లర ధరలను నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలైకొంటాయని కేంద్రఉత్తర్వు పేర్కొంటున్నది.

దేశమంతటా గోధుమ పంపిణీ న్యాయంగా జరగడానికి, చౌక దుకాణాల ద్వారా లభింపచేయడానికి ఈ చర్యలైకొనడం జరిగిందని అధికార ప్రతినిధి వివరించారు.

గోధుమ సరఫరా కొత్త విధానం ప్రకారం, మిగులు రాష్ట్రాలనుండి కరువు రాష్ట్రాలకు మాత్రమే గోధుమవ్యాపారాన్ని అనుమతిస్తున్నారు. 150 రూపాయల ధర అంటే, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లనుండి రైళ్ళద్వారా రవాణా మేరకు అని భావించవలసి ఉన్నది

ఈకొత్త ఏర్పాటుద్వారా అందే గోధుమ ధరలు నిర్ణయించే వివయమై వ్యవసాయ శాఖ కేంద్ర మంతితో చర్చలకై ఈనెల 12న తరుగు రాష్ట్రాల ఆహారశాఖమంత్రులు ఇక్కడికి వస్తున్నారు.

ఖమ్మంలో స్పిరిట్ ఆక్రమణిల్వల స్వాధీనం

ఖమ్మం, జూన్ 6

ఎక్సైజు అధికారులు గత శుక్రవారం ఇక్కడ రిక్కా బజార్‌లోని పంతంగి తుక్కాబాయి అనే ఒక మహిళ ఇంటిపై దాడి జరిపి అక్రమంగా దాచిన 92 లీటర్ల స్పిరిట్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఆమె స్పిరిట్‌ను అక్రమంగా నిలువ చేస్తూ అమ్మకం చేస్తున్నదన్న ఆరోపణపై పోలీసులు కేసుపెట్టి ఆమెను అరెస్టుచేశారు.

అగ్నిప్రమాదంలో ఒకరి మృతి

58 ఇళ్లు, 500 బస్తాల ధాన్యం దగ్ధం

హైదరాబాద్, జూన్ 6 (పి.టి.ఐ)

పశ్చిమగోదావరిజిల్లా గోపవరం గ్రామములో గత ఆదివారంనాడు సంభవించిన అగ్నిప్రమాదంలో ఒకరు మరణించారు. 58 ఇళ్ళు, 500 బస్తాల వరిధాన్యం దగ్ధమైనాయి. నష్టం లక్షా అరవైఐదువేల రూపాయల మేరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

జడ్‌చర్ల సమితి రైతులకు విత్తనాల సరఫరా

జడ్‌చర్ల, జూన్ 6

అధికారులుబలవంతంగా విత్తనాలను కొనుగోలు చేసి, వీటిని లాభనష్టంలేనిరీతిలో రైతులకు సరఫరా చేయాలని జడ్‌చర్ల సమితి నిర్ణయం గైకొన్నది.

సమితి అధ్యక్షుడు శ్రీ జె. రమణందన్‌రెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగిన ఏడవ స్థాయి సంఘ సమావేశంలో ఇందుకోసం 2వేల 500 రూపాయలను కూడా మంజూరు చేశారు.

సమితి విస్తరణాధికారి శ్రీ మహ్మద్ హాది 18 గ్రామపంచాయితీలు బడ్జెట్‌ను సభకు సమర్పించారు. సభ వీటిని ఆమోదించినది.

10నుండి లైబ్రరీ సైన్స్ సర్టిఫికెట్ కోర్సు

హైదరాబాద్, జూన్ 6

లైబ్రరీ సైన్సు కేంద్ర సంస్థ లైబ్రరీ సైన్సులో సర్టిఫికెట్ కోర్సును నిర్వహిస్తున్నది. ఈ కోర్సు ఈ నెల 10వ తేదీ నుండి ప్రారంభమయి, 4నెలలపాటు కొనసాగుతుంది.

సికింద్రాబాద్‌లోని రిక్రియేషన్ బజారులో గల బాలికోన్నత పాఠశాలలో ప్రతిరోజు సాయంత్రం 6నుండి 8గంటలమధ్య ఈ కోర్సు తరగతులు జరుగుతాయి.

పైన పేర్కొన్న పాఠశాలనుండి ఈ కోర్సుకు సంబంధించిన వివరాలను పొందవచ్చును.

ఆంధ్రా యూనివర్సిటీలో వాతావరణశాస్త్ర విభాగం ఏర్పాటు

(ఆంధ్రభూమి పతినిధి)

విశాఖపట్నం జూన్ 6

ఆంధ్రయూనివర్సిటీలో యునెస్కో సహాయంతో పరిసరాల వాతావరణ శాస్త్ర విభాగాన్ని ఏర్పాటుచేసే పతిపాదన ఉందని వైస్ ఛాన్సెలర్ శ్రీ ఎల్. బుల్లయ్య నిన్న ఇక్కడ తెలిపారు. యునెస్కో, యు. ఎన్. డి. పి సహాయాన్ని అర్థిస్తూ యూనివర్సిటీ గ్రాంట్ల సంఘానికి పథకాన్ని సమర్పించామని ఆయన టి. ఎన్. ఎన్ సభహాలులో జరిగినశుద్ధవాతావరణ దినం" సందర్భంగా జరిగిన సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

పోర్టుట్రస్టు చైర్మన్ శ్రీ కె. రావు సమావేశాన్ని ప్రారంభిస్తూ విశాఖపట్నం 21వ శతాబ్దపు నగరమని పోర్టుట్రస్టుతో కలిసి కాలుష్య నివారణకు ఆంధ్రాయూనివర్సిటీ కెమికల్ ఇంజనీరింగ్‌శాఖ ఒక పథకాన్ని పారిశ్రామిక విజ్ఞానశాస్త్ర మండలికి అందజేసినదని ముడి ఇనుము ధూళివల్ల ఏర్పడే కాలుష్యాన్ని తొలగించ డానికి చర్యలు తీసుకొంటున్నట్టు ఆయన టాటర్ హార్బర్ గురించి తెలుపుతున్న సందర్భంలో చెప్పారు.

సర్కార్ జిల్లాల టీచర్ల స్థానాలకు ఎన్నికలు

(ఆంధ్రభూమి పతినిధి)

విశాఖపట్నం, జూన్ 6

సర్కార్ జిల్లాల టీచర్లు, గ్రాడ్యుయేట్ల నియోజకవర్గాల నుండి కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడానికి ప్రజాప్రాతినిధ్యచట్టం 16, 30, 56 సెక్షన్ల క్రింద నోటీసులు జారీచేశారు. నామినేషన్లు దాఖలు చేయడానికి జూన్ 13 ఆఖరు తేది. ఉపసంహరణకు చివరితేది జూన్ 15. అవసరమైతే జూలై 7న ఎన్నికలు జరుగుతాయి.

నిజామాబాద్‌లో పరీక్షల బహిష్కరణ

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ జూన్ 6

స్థానిక జూనియర్ కాలేజి ఇంటర్ రెండవ సంవత్సరం ఆర్ట్స్ విద్యార్థులు తమ పరీక్ష సెంటర్‌ను హరిహరన్ మార్వాడీ స్కూల్‌కు మార్చినందులకు నిరసనగా మొన్న పరీక్షలను బహిష్కరించి, పట్టణ వీధులగుండా ఊరేగింపు జరిపారు.

ప్రత్తిపంటు తెగులుకు కొత్త మందు

మద్రాసు, జూన్ 6

ప్రత్తిపంటకు, మొక్కజొన్న పంటకు వచ్చే తెగుళ్ళకు ఒక కొత్త మందును అమెరికాలో తయారుచేశారు. దీనికి "పెన్‌కాప్ ఎం" అని పేరు పెట్టారు. ఈ మందు ఈ పంటలకు పట్టే పురుగును చంపుతుంది. మనుషులకు ఏ విధంగా ప్రమాదకారి కాకుండా, తెగుళ్ళమీదపనిచేసే విధంగా దీనిని తయారుచేశారు.

ఈ మందు నైలాన్ గుళికలలో నింపి ఉంటుంది. ఈ గుళికలను నీటిలోకలిపి ప్రత్తి, మొక్కజొన్న, సోయాచిక్కుడు వగైరా పైర్లమీద చల్లవచ్చు.

భారత అణుసాధన పరీక్షకు థాయ్‌లాండ్ సమర్థన

బాంగ్‌కాక్ జూన్ 6 (ఎ. ఎస్. పి)

భారతదేశం స్వయంగా అణ్వస్త్రాలు తయారు చేసుకోవడానికి సాహసించినదితమ దేశ భద్రతను గట్టిపరచుకోవడానికే కాని ఇతర దేశాలపై దాడి చేయడానికి కాదని థాయ్‌లాండ్ విదేశాంగ మంత్రి ఇసారాగన్ అన్నారు.

"భారతదేశం తమ భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేసుకుంటున్నదేకాని, అణ్వాయుధానికి తయారవుతున్నదని నేననుకోను" అని ఆయన అన్నారు.

అణుపాటవ పరీక్షలకు థాయ్‌లాండ్ ఎప్పుడూ వ్యతిరేకమే. అయితే భారతదేశం శాంతియుత ప్రయోజనాల కోసమే యీ పరీక్ష జరిపినట్టు ప్రకటించినందువల్లథాయ్‌లాండ్ అందుకు అభ్యంతరం చెప్పడం లేదని ఆయన అన్నారు.

"భారత దేశంమాట నిలుపుకుంటుందో లేదో చేచూస్తాం" అని కూడా ఆయన అన్నారు.

గొప్ప సువర్ణావకాశము

స్త్రీలకు, పురుషులకు – పెండ్లి అయిన వారు, పెండ్లి కానివారు, డాక్టర్ చౌదరి (Sexologist) సంప్రదించండి. దాంపత్య జీవితము సుఖమయం చేసుకొనండి.

సమయము: ఉ॥ 9 నుండి మ॥ 12–30 వరకు మరియు సా॥ 5–00 నుండి రాత్రి 8–30 వరకు.

రాయల్ డిస్పెన్సరి

మొదటి అంతస్తు, నవరంగ్ టాకీస్‌ఎదుట హైదరాబాద్.

వేతన పట్టికల తయారీలో కంప్యూటర్ల వినియోగం

లాలాగూడ, మెట్టుగూడ వర్క్‌షాపులలో యంత్రాలకు ప్రారంభోత్సవం

హైదరాబాద్ జూన్ 6 (ఎ. ఎన్. ఎస్)

దక్షిణ మధ్య రైల్వేశోని లాలాగూడా, మెట్టుగూడ వర్క్ షాప్‌లలో పనిచేసే సిబ్బంది జీతాల పట్టికలను తయారుచేసే కంప్యూటర్లకు రైల్వేల ఆర్థిక సలహాదారు శ్రీ ఇ. వరదాచారి నేడు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ వరదాచారి మీట నొక్కగానే 4700 మంది పనివారి వేతన పట్టికలు యంత్రాలలో నుండి బయటకు రావారంభించాయి.

సికిందరాబాద్‌లోని మినిస్టీరియల్ సిబ్బంది 8వేల మంది జీతాల పట్టికలను కంప్యూటర్లే తయారు చేస్తున్నాయి.

ఈ కంప్యూటర్లు ఉద్యోగుల జీతాల పట్టికలను తయారు చేయడమేగాక, వారి సెలవు లెక్కలను, ప్రావిడెంట్‌ఫండ్ లెక్కలను, సర్వీసు రికార్డులను, తీసుకున్న రుణాలు, అడ్వాన్సుల లెక్కలను కూడా తయారు చేస్తాయి.

డేటా ప్రాసెసింగ్ మేనేజర్ శ్రీ ఆర్. ఎన్. సోనీ అతిథులకు స్వాగతం చెప్పారు డిప్యూటీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ వి. యన్. శాస్త్రి ఈ పద్ధతిని వివరించారు.

నగరంలో నేడు కక్షసాధింపు చర్యల వ్యతిరేక దినం

హైదరాబాద్, జూన్ 6 (పి.టి.ఐ

కేంద్ర ప్రభుత్వోద్యోగుల మహాసమాఖ్య రాష్ట్ర కార్యవర్గం ఇటీవల సమావేశమై యీనెల 7వ తేదీన "కక్షసాధింపు తర్యల వ్యతిరేకదినం" జరపాలని నిర్ణయించినది. రైల్వేసిబ్బందిపట్ల ప్రభుత్వ వైఖరిని ఖండించినది.

సురపురం చెంచులకు ఇళ్ళ స్థలాలు

అచ్చంపేట, జూన్ 6

మహబూబ్‌నగర్ జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎమ్. గోపాలరెడ్డి ఇటీవల సురపురం గ్రామానికి చెందిన ఐదుగురు చెంచులకు, రామాజిపల్లెకు చెందిన9మంది చెంచులకుఇళ్ళస్థలాల పట్టాలను పంచిపెట్టారు.

శ్రీ గోపాలరెడ్డి ఈ సందర్భంలోమాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చే వందరూపాయలతో కాబ్బాలికంగా పెద్దేను నిర్మించుకోవాలని వారికి సూచించారు.

జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి శ్రీ కృష్ణస్వామి జిల్లాగిరిజన సంక్షేమ శాఖాధికారి శ్రీ కృష్ణమూర్తి, అచ్చంపేట తహశీల్‌దారు శ్రీ ఎన్. సుబ్బారావు ఈ సందర్భంలో ఆయన వెంట ఉన్నారు.

ప్రభుత్వరంగ సంస్థకు ఫ్యాక్టరీ నిర్మాణంపనులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 6

భీమసింగి చక్కెర ఫ్యాక్టరీ చైర్మన్‌గా ఉన్న జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారత రెడ్డి 48–50 లక్షల సివిల్ పనులు పూర్తి చేయడానికి ఒక ప్రభుత్వరంగ సంస్థ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్సు లిమిటెడ్‌తో ఒప్పందంపై సంతకం చేశారు. 1975 డిసెంబరు కల్లా ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కావచ్చు. గోదాము, గెస్టుహౌస్‌నిర్మాణానికి జె. జె. అసోసియేట్స్ ఆర్కిటెక్ట్సు వారు ప్లానుదాఖలుచేశారు.

బళ్ళారిజిల్లాలో 1380బస్తాల బియ్యం నిల్వలు స్వాధీనం

గుల్బర్గా, జూన్ 6 (పి.టి.ఐ)

బళ్ళారి జిల్లాలోని సిరుగుప్పలో రెండు బియ్యంమిల్లులనుండి1382 బస్తాల బియ్యం అక్రమ నిల్వలను సి. ఐ. డి. అధికారులు స్వాధీన పరుచుకొన్నారు.

ఆదిలాబాద్ సమితిలో పన్నుల వసూళ్ళు

ఆదిలాబాద్, జూన్ 6

ఆదిలాబాద్‌సమితిలోని 64గ్రామపంచాయితీలలో పన్నులు పూర్తిగా వసూలయ్యాయి. ఈ సమితిలో మొత్తం 69గ్రామ పంచాయితీలు ఉన్నాయి.

నిజామాబాద్ జిల్లా కేంద్ర ఆసుపత్రిలో సౌకర్యాలు మృగ్యం

శాసన సభ్యుడు డాక్టర్ చక్రధరరావు విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

నిజామాబాద్, జూన్ 6

జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలో రోగులకు మందు, మాత్రలు, యింజెక్షనులు దొరకనందున మధ్య తరగతి, పేదవారు నానా కష్టాలకు గురిఅవుతున్నారు. ఆపరేషనులకు కావలసిన కనీస మందులు గ్లూకోజ్ సెలైన్, స్పిరిట్‌కూడా లభించకపోవుటచే, రోగులు బజారులో కొనితెచ్చుకోవలసివస్తుంది. హాస్పిటల్ అభ్యయిజరీ కమిటీ నామమాత్రానికే వున్నదని సభ్యుల సమావేశాలలో యిచ్చిన సలహాలను వైద్య అధికారులు పాటించడంలేదని, శాసన సభ్యుడు డాక్టర్ వి. చక్రధరరావు మా పత్రినిధికి తెల్పారు.

రసాయినిక ఎరువుల కొరత

రైతులకు ఎరువులు లభ్యం కావటంలేదు. పంచాయితీ సమితి ఆఫీసుచుట్టూ తిరగలేక రైతులు కొందరు బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు కొనుంటున్నారు. అధికారుల అనుమతిలేకుండా ఎరువులు వ్యాపారులు తమ యిష్టానుసారంగా "ప్రీ సేల్" కోటానుకూడా అమ్ముతున్నారు. దీని విషయమై 12 వ తేదీన జరుగనున్న జిల్లా ఎరువుల పంపిణీ కమిటీలో చర్చకు అజెండా పంపినానని; ఎరువుల పంపిణీ సరిగాలేనందున రైతులు చాలా నష్ట కష్టాలకు గురి అవుతారని డాక్టర్ చక్రధరరావు అన్నారు.

బీదలకు యిండ్ల స్థలాలు

ఉపాధి కొరకు చుట్టుప్రక్కల జిల్లాల నుండి కూడా కొన్నివేల మంది పురుషులు బతక యిక్కడకు వచ్చినారని, వీరికి ఉండడానికి యిండ్లకొరత పెద్ద సమస్యగా తయారైందని; యీ విషయమై ప్రభుత్వానికి పెక్కుమార్లు మొరపెట్టుకోవడం జరిగిందని; ప్రస్తుతానికి ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల రూపాయలకు ఐదులు యిరవై లక్షల రూపాయలు మంజూరు కావాలని, అప్పుడే కనీసం సగం మంది కైనా యిండ్ల ప్లాటులు లభించగలవని డాక్టరు చక్రధరరావు అన్నారు.

జూదగృహాలు– మట్కాలు

నిజామాబాదు పట్టణంలో జూదగృహాలు మట్కా కేంద్రాలు నిరాటంకంగా బహిరంగంగా దిన దినాభివృద్ధి చెందుతున్నవి. యీ జూద గృహాల నుండి, క్లబ్‌ల నుండి పోలీసు శాఖకు మామూళ్ళు యివ్వటంవల్ల వాటిపై చర్య తీసుకోవడంలో పోలీసు అధికార్లు అంతా పట్టించుకోవడంలేదని, యీలాటి చట్ట వ్యతిరేక విషయాలను పోలీసుశాఖ ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకొని రావడం జరిగిందని; కాని మామూళ్ళు తినమరిగిన పోలీసు అధికార్లు సంఘ వ్యతిరేకులపై, జూద గృహాలపై గట్టి చర్యలు తీసుకోనందులకు స్థానిక పోలీసుఅధికారులను డాక్టర్ చక్రధరరావు విమర్శించారు.

సమితి పరిశీలక దళాలు గోలన్ ప్రాంతానికి రాక

కైరో, జూన్ 6 (యు. పి. ఐ)

గోలన్ గుట్టల పాంతంలో పోరాట విరమణపై పర్యవేక్షణ జరిపే నిమిత్తం ఐక్యరాజ్య సమితి పరిశీలక బృందాలు ఆ ప్రాంతానికి నిన్ననే చేరుకొన్నవి.

సుమారు 700 మంది అధికారులు సైనికులతో కూడిన బృందం నేటి నుండి పని ప్రారంభిస్తుంది.

63 వేల మందికి ఉపాధి కల్పన

న్యూఢిల్లీ, జూన్ 6

దేశంలో వివిధ ఉద్యోగ సాధన కార్యాలయాలలో 1974 మార్చి నెలలో 3,85,849 మంది పేరు నమోదు చేసుకొన్నారు. 1974 మార్చి మాసాంతానికి ఈ కార్యాలయాలలో నమోదు చేసుకొన్న నిరుద్యోగుల సంఖ్య 61,57,409 ఈ సమీక్షా మాసంలో 63,097 గురు అభ్యర్థులకు ఉద్యోగాలు చూపించారు.

కార్మిక న్యాయస్థాన ప్రధానాధికారిగా డి.డి.గుప్త

న్యూఢిల్లీ, జూన్ 6

కార్మిక న్యాయస్థానంలో అధ్యక్షత వహించే ప్రధానాధికారిగా శ్రీ డి.డి. గుప్తా నియమితులు అయ్యారు. దీని తాలూకు ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంటుంది. కార్మిక మంత్రిత్వశాఖ జారీ చేసిన ఒక పకటనలో ఈ విషయం వెల్లడిఅయ్యింది.

అంతర్రాష్ట్ర టోకు వ్యాపారంలో గోధుమ గరిష్ఠ ధర 150

కేంద్ర నిర్ణయం : ఆయా ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వాలకు ధరల నిర్ణయాధికారం

న్యూఢిల్లీ, జూన్ 6 (పి.టి.ఐ)

టోకు వ్యాపారస్తుల అంతరాష్ట్ర గోధుమ వ్యాపారానికి అన్ని సుంకాలు, ఖర్చులతోసహా క్వింటాల్‌కు 150 రూపాయలు గరిష్ఠ ధరగా కేంద్రప్రభుత్వం నేడు నిర్ణయించింది.

1955 అత్యావశ్యక వస్తువులచట్టం 3వ సెక్షన్‌క్రింద గరిష్ఠ ధరను నిర్ణయిస్తూ ఈ ఉత్తర్వును ప్రభుత్వం జారీచేసింది.

తమ తమ ప్రాంతాలలో గోధుమలోకు చిల్లర ధరలను నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలైకొంటాయని కేంద్రఉత్తర్వు పేర్కొంటున్నది.

దేశమంతటా గోధుమ పంపిణీ న్యాయంగా జరగడానికి, చౌక దుకాణాల ద్వారా లభింపచేయడానికి ఈ చర్యలైకొనడం జరిగిందని అధికార ప్రతినిధి వివరించారు.

గోధుమ సరఫరా కొత్త విధానం ప్రకారం, మిగులు రాష్ట్రాలనుండి కరువు రాష్ట్రాలకు మాత్రమే గోధుమవ్యాపారాన్ని అనుమతిస్తున్నారు. 150 రూపాయల ధర అంటే, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లనుండి రైళ్ళద్వారా రవాణా మేరకు అని భావించవలసి ఉన్నది

ఈకొత్త ఏర్పాటుద్వారా అందే గోధుమ ధరలు నిర్ణయించే వివయమై వ్యవసాయ శాఖ కేంద్ర మంతితో చర్చలకై ఈనెల 12న తరుగు రాష్ట్రాల ఆహారశాఖమంత్రులు ఇక్కడికి వస్తున్నారు.

బహిరంగ ప్రకటన

కొహెడా నివాసి శ్రీ కె. యాదగిరి, నాక్లయింటు ఈస్ట్ హైదరాబాదు కొహెడా నివాసిని శ్రీమతి కె. లక్ష్మీనర్సమ్మ దత్తపుత్రుడుకాదు. మరియు ఆతనికి వ్యవసాయ భూములు ఇతర ఆస్తులపై ఎట్టి హక్కులేదు.

సయ్యద్ రహీముద్దీన్
బి.ఏ. ఎల్ఎల్.బి
అడ్వొకేట్

(R-5422)

రైతులకు శుభవార్త

హెచ్చు దిగుబడినిచ్చు ఆముదము విత్తనములు, 157 B, R 63, అరుణ మరియు వరి విత్తనములు C-12329 R.P. 5-40 దొరుకును.

కొణిజేటి మల్లయ్య అండ్ కంపెని
ఉస్మాన్ గంజ్, హైదరాబాదు
P. No. 42249, 51979, Resi. 31345
రూపకమల్
బ్యాంకు స్ట్రీట్, హైదరాబాదు,
P. N. 41158, Resi. 42500

A.A.

సి.పి.డబ్ల్యు.డి, హైదరాబాద్

[దిగువతెల్పిన ఐటముల] హైదరాబాద్ సికింద్రాబాదుకు సరఫరాచేయుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [ఎలక్ట్రికల్], సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్, సి.పి.డబ్ల్యుడి, 5–9–186, బాపెల్‌రోడ్, హైదరా

మళ్ళీ రైల్వేసిబ్బంది సమ్మె: ఫెర్నాండెజ్ బెదరింపు

కలకత్తా, జూన్ 6 (పి. టి. ఐ)

రైల్వేఉద్యోగుల అణచివేత చర్యలు ఆపి, చర్చలద్వారా వారికోర్కెలు పరిష్కరించకపోతే మరో పోరాటం సాగించగలమని రైల్వేసిబ్బంది పోరాట సమన్వయ సమితి కన్వీనర్ శ్రీ జార్జిఫెర్నాండెజ్ నిన్న ఇక్కడ బెదరించారు.

పాట్నానుంచి ఇక్కడకు వచ్చిన ఫెర్నాండెజ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఏపక్షంగా రైల్వేసమ్మె ఏరమించి ఎనిమిది రోజులైనదనీ, ఇంకా వెయ్యిమంది ఉద్యోగులు జైళ్ళలో ఉన్నారని 16 వేలమందిని ఉద్యోగులనుండి తొలగిస్తూ నోటీసులు జారీచేశారని చెప్పారు. 15 లక్షలమంది ఉద్యోగులు సర్టిఫికేట్ అయినదని సమ్మెలో పాల్గొన్నందుకు శిక్ష సాధింపు చర్యలు ఉంటేపోనీ రాష్ట్రపతి, ప్రధాని, ఇతర పదవీప్రతిష్ఠలు ఇచ్చిన హామీలకు ఇది విరుద్ధమని ఆయన అన్నారు.

చర్చలు జరిగితీరాలని ఆచర్చలు రైల్వేసిబ్బంది పోరాట సమన్వయ సమితితోనే జరగాలని అలా జరగకపోతే మళ్ళీ పోరాటం తప్పదని శ్రీ ఫెర్నాండెజ్ అన్నారు.

"చర్చలద్వారా పరిష్కారం కుదరాలనే మేము ఆశిస్తున్నాం అయితే ప్రభుత్వం మరో సమ్మె కావాలనుకుంటే అందుకు మేము సిద్ధమే రైల్వేఉద్యోగుల స్థైర్యం సడలలేదు" అని ఫెర్నాండెజ్ అన్నారు.

కౌన్సిల్ ఎన్నికల కార్యక్రమం

హైదరాబాద్, జూన్ 6

ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో దిగువ పేర్కొన్న పదవీకాలం పూర్తిఅయినకారణంగా ఖాళీఏర్పడిన పదిస్థానాలను భర్తీ చేయడానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభనియోజక వర్గంనుండి జరిగే ద్వైవార్షిక ఎన్నికలను త్వరలోనే నిర్వహిస్తారు.

శ్రీ అబ్దుల్ రహిమాన్‌ఖాన్, శ్రీ తోట రామస్వామి, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ గుంటూరు బాపనయ్య, శ్రీ కొమిజెట్టి బోసయ్య, శ్రీ సయ్యద్ అహ మదుల్లాఖాద్రీ, శ్రీ వి.వి.వి.ఆర్.కె. యాచేంద్ర, శ్రీ ఎం. ఆర్. శ్యామ్‌రావు, శ్రీ జి. సుధాకర్‌రావు, శ్రీ వి. పురుషోత్తమరెడ్డి ఈ పదిమంది సభ్యుల పదవీకాలం పూర్తయినది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు ఎన్నుకునే యీ కార్యక్రమాన్ని దిగువవిధంగా నిర్వహించడానికి ఎన్నికల సంఘం ఆమోదించింది.

ప్రజాప్రతినిధుల చట్టం 153వ నోటిఫికేషన్ ప్రచురణ జూన్ 10 నామినేషన్ల దాఖలు జూన్ 17 నామినేషన్ల పరిశీలనతేదీ జూన్ 18 అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకునే ఆఖరితేదీ జూన్ 20 అవసరమైతే పోలింగ్ జరిగే తేదీ జూన్ 27 ఎన్నికల నిర్వహణపూర్తిఅయ్యేతేదీ 1974 జూన్ 30 పై కార్యక్రమం తాత్కాలికమైనది నోటిఫికేషన్ జారీ అయ్యేపులోన మార్పులు జరగవచ్చు.

కోస్తా ఆంధ్ర ప్రణాళిక, అభివృద్ధిసంఘంకార్యాలయం

హైదరాబాద్, జూన్ 6

కోస్తా ఆంధ్ర ప్రణాళిక, అభివృద్ధి సంఘంఅధ్యక్షుడు శ్రీ ఆర్. దశరథరామ రెడ్డి కార్యాలయం, ఇంటినెం 3.6.369/బి/3, హిమాయత్‌నగర్ హైదరాబాదు 5000290 నెలకొల్పబడింది. ఫోను నెం. 62663.

పరస్పర ప్రయోజనాల దృష్ట్యా ఇండియాతో ఫ్రాన్స్ మైత్రి

పారిస్, జూన్ 6 (ఎ. ఎఫ్. పి)

భారత ఫ్రాన్స్‌ల మధ్య మైత్రి ఉభయ దేశాల ప్రయోజనాల దృష్ట్యా కొనసాగుతూనే ఉంటుందని ఫ్రాన్స్ అధ్యక్షుడు వాలెరీ గిస్కార్డ్‌డి ఎస్టియాంగ్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

గిస్కార్డు ఫ్రాన్స్ అధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా మన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ పంపిన శుభాకాంక్షలకు జవాబు పంపుతూ పై ప్రకటన చేశారు.

"గత నవంబరులో నేనుఇండియా సందర్శించినపుడు ఇండియా ప్రతిష్ఠ, మనత, నాగరికత నాపైపటిష్టమైన ముద్రవేశాయి" అన్నారాయన.

ముస్లాపురం ముదిరాజ సంఘం

ముస్లాపురం, జూన్ 6

మెదక్ జిల్లా అందోలు తాలూకా ముస్లాపురం గ్రామంలో ముదిరాజ కులస్తులు సమావేశమై ఒక సంఘాన్ని స్థాపించుకున్నారు.

శ్రీ నార్సిన్ కిష్టయ్య అధ్యక్షుడు, నార్సిన్ పెద కిష్టయ్య ఉపాధ్యక్షుడు, ఇప్ప నరసింహులు ప్రధాన కార్యదర్శి, నార్సిన్ సంగయ్య సహాయ కార్యదర్శి, ఎండ్రుకోల్ భాగయ్య కోశాధిపతి.

ఈ సమావేశానికి ప్రత్యేకాహ్వానితులుగా వచ్చిన పండితులు శ్రీవయనులవారి సదాశివశర్మ ముదిరాజుల చరిత్రను వివరించారు. తొగ్కాల్ ముదిరాజ సంఘం అధ్యక్షుడు శ్రీ డి. రాములు సంఘ కార్యకలాపాలను గురించి రాత్రి పాఠశాల గురించి వివరించారు.

నగర మేజిస్ట్రేట్ రాజయ్య బదిలీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జూన్ 6

ప్రస్తుతం సికిందరాబాద్ కుట్రకేసు విచారణ జరుపుతున్న నగర మేజిస్ట్రేట్ శ్రీ ఎం. రాజయ్యఖమ్మంజిల్లా ఎల్లందులో జిల్లా మున్సిఫ్‌గా బదిలీచేసారు. ఆయన ఇక్కడ పదిహేనురోజులుమాత్రమే పని చేసారు. ఆయన స్థానంలో కరీంనగర్ జిల్లా మంథెన మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ సాగర్ రెడ్డిని నియమించారు.

సికిందరాబాద్ కోర్టులోని మరో నగర మేజిస్ట్రేట్ శ్రీ టి. సరస్వతీదేవిని హైదరాబాద్ నగర కోర్టుకు బదిలీ చేసారు

తక్కువకూలీకిఒప్పుకోలేదని హరిజనుల ఇళ్ళు దగ్ధం

బాలియా, జూన్ 6 (పి. టి. ఐ.)

తక్కువకూలీకి పని చేయడానికి ఒక హరిజనుడు నిరాకరించాడన్న కక్షతో భరౌలీగ్రామంలో హరిజనులకు చెందిన ఐదు గుడిసెలను సవర్ణులు గత నెల 31వ తేదీనాడు తగలబెట్టారని మాజీమంత్రి శ్రీ నగీనాసింగ్ ఆ గ్రామాన్ని సందర్శించి వచ్చి విలేకరులకు తెలిపారు.

గతనెలలో పొరుగుగ్రామమైన నారాయణ్‌పూర్‌లోని హరిజనులను సవర్ణులు కొట్టి, చిత్రహింసలకు గురిచేశారనీ, దానితో వారు గ్రామాన్ని వదలి పారిపోయారనీ ఆయన పేర్కొన్నారు.

1967 నుండి తమపై అడపాతడపా ఇట్టి దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆ గ్రామాలవారు శ్రీ నగీనాసింగ్‌కు తెలిపారు.

పోలీసు సహాయంవల్ల వడ్డీవ్యాపారుల నుండి యు.డి.సి.కి విముక్తి

హైదరాబాద్, జూన్ 6 (ఏ.ఎన్.ఎస్)

అప్పుగా తీసుకున్న అసలుకు రెట్టింపు సొమ్ము చెల్లించినా ఇంకా వడ్డీ వసూలు చేస్తున్న వడ్డీ వ్యాపారుల బారినుండి ఒక ప్రభుత్వోద్యోగిని పోలీసులు రక్షించిన ఉదంతం ఇక్కడ వెల్లడయింది.

ఒక డైరెక్టరేట్‌లో యు. డి. సి. గా పనిచేస్తున్న ఈ వ్యక్తి గత నాలుగేళ్లుగా ప్రతినెలా తనకు వచ్చిన 400 రూపాయల వేతనమంతా ఈ వడ్డీవ్యాపారులకు చెల్లిస్తూ వచ్చినా రుణం నుండి విముక్తి పొందలేకపోయాడు.

ఈ వ్యక్తిని పీడిస్తున్న తొమ్మిది మంది వడ్డీ వ్యాపారులలో ఐదుగురిని నిర్బంధించడానికి పోలీసు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ పి. బాబీ ఆదేశాలు జారీ చేశారు

ఈ యు.డి.సి తొలుత 1971లో ఒక వడ్డీ వ్యాపారి వద్ద నుండి ఐదు వందల రూపాయలు అప్పు తీసుకున్నాడు. వడ్డీ బకాయా విపరీతంగా పెరిగిపోతూవచ్చింది.

ఏడాది తర్వాత ఇది చెల్లించడానికై ఒక పఠాన్ వద్ద నుండి మరో ఐదువందల రూపాయల అప్పు తీసుకున్నాడు. ఈ ఇద్దరు వడ్డీ వ్యాపారులు ఇంకా వడ్డీ వసూలు చేస్తూనే ఉన్నారు. ఈ విధంగా ఈ యు.డి.సి క్రమంగా తొమ్మిది మంది వడ్డీ వ్యాపారుల వలలో చిక్కాడు. చివరకు విధిలేక చార్మినార్ ప్రాంత పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ బాబీ వద్దకు వచ్చి మొరపెట్టుకున్నాడు.

పోలీసులు జోక్యం చేసుకొని అతనిని ఈ బాధ నుండి విముక్తుని చేసారు.

చార్మినార్ పోలీసులు నిన్న ఇద్దరు వడ్డీ వ్యాపారులను అరెస్టు చేశారు. ఈ వడ్డీ వ్యాపారులు తమిళనాడుకు చెందినవాటు.

దినకూలి చేసుకునే కార్మికులకు యీ వడ్డీ వ్యాపారులు చాలా చిన్న మొత్తాలు ఐదు రూపాయల నుండి 25 రూపాయల వరకు అప్పుగా ఇచ్చి రోజుకు రూపాయకు 30 పైసలు వడ్డీ వసూలుచేస్తూ విపరీతంగా దోపిడీ చేస్తున్నారనీ, ఒక్కొక్క వడ్డీ వ్యాపారి ఈ విధంగా రోజుకు వంద రూపాయలు సంపాదిస్తున్నారని ఒక పోలీసు అధికారి చెప్పారు. కొందరు వడ్డీ వ్యాపారులు తాము నేరుగా కాకుండా ముగ్గురు నలుగురు ఏజంట్లను నియమించి వారిద్వారా వసూళ్లు సాగిస్తున్న విషయం కూడా పోలీసుల దర్యాప్తులో వెల్లడయింది.

బలహీన వర్గాలకు యిండ్ల సౌకర్యం

హైదరాబాద్, జూన్ 6

సాంఘిక సంక్షేమశాఖామంత్రి, శ్రీ భట్టం శ్రీరామమూర్తి గుంటూరులో ప్రసంగిస్తూ వచ్చే రెండు సంవత్సరాలలో రాష్ట్రంలోని హరిజనులకు యితర బలహీన వర్గాలకు యిండ్ల స్థలాలు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఇటీవల సత్తెనపల్లిలో తాలూకా భూమిలేని పేదల మహాసభలో ప్రసంగిస్తూ పెదిడంగా అన్నారు. అచ్చంపేట దిడుగు, పొనుగుపాడు సత్తెనపల్లి గ్రామాలకు చెందిన భూమిలేని హరిజనులు, యితర పేద ప్రజలకు 150 బంజరు భూమి పట్టాలను మంత్రి పంపిణీ చేశారు.

పేదలకు పంపిణీ చేసిన ప్రభుత్వ బంజరు భూములకు సంబంధించి జరిగే క్రయ విక్రయ లావాదేవీలు చెల్లవని ఆయన అన్నారు. అంతేగాక అటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటారని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ భూములన్నిటిని ఆరునెలలోగా పంపిణీ చేస్తారని అన్నారు.

45మంది జీవితభీమా ఏజెంట్లకు బహుమతులు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6

జీవితభీమాసంస్థ హైదరాబాద్ డివిజన్‌లోని సికిందరాబాద్ శాఖ ఏజంట్లు 45 మందికి 1973–74 సంవత్సరంలో సమర్థంగా జీవితభీమా వ్యాపారాన్ని నిర్వహించినందుకు వివిధ బహుమతులు లభించాయి.

బ్రాంచి కార్యాలయంలో ఈ సందర్భంగా జరిగిన సభలో డివిజనల్ మేనేజర్ సతీమణి శ్రీమతి కె.వి.వై. శాస్త్రి బహుమతులను, సర్టిఫికెట్లను ఇచ్చారు. శ్రీ కె.వి.వై. శాస్త్రి సభకు అధ్యక్షతవహించారు.

బహుమతి విజేతలను అభినందిస్తూ జంటనగరాలలో జీవితభీమా వ్యాపారాన్ని ఎక్కువగా సంపాదించాలని శ్రీ శాస్త్రి కోరారు పట్టణాలలో పనిగా మీ ఐ ప్రాంతాలనుండి కూడా జీవిత భీమా పాలసీలు ఎక్కువమంచి తీసుకునేలా చేయాలని ఆయన సలహా ఇచ్చారు.

అసిస్టెంట్ డెవలప్‌మెంట్ మేనేజర్ పి. సుబ్రహ్మణ్యం ప్రీమియం ఆదాయం పెరిగేలా శ్రమ వహించాలని సలహాఇచ్చారు

ప్రధాన అతిథిగా దక్కన్‌క్రానికల్ మేనేజింగ్ పార్టనర్ కె. ఆర్. సందగోపాల్ హాజరయ్యారు. సీనియర్ బ్రాంచి మేనేజర్ మీర్ఇనాయత్‌హుసేన్ అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ కె. జి. అయ్యంగార్ ఈ సమావేశంలో ప్రసంగించారు.

సినీ నటీనటుల కాంబినేషన్‌తో

ది. 7–6–74 రాత్రి 9–30 గంటలకు శుక్రవారం

హైద్రాబాద్

గాంధీభవన్‌లో

రణధీర్ ఆర్టు థియేటర్సు, మద్రాసు వారు సమర్పించు

రక్తకన్నీరు (తెలుగు)

రేట్లు: 10/–, 5/–, 3/–

(ఆర్–5424)

PEOPLE'S TUTORIAL COLLEGE

Gunfoundry Road, Hyderabad. A.P. Phone No. 34936

This college which has to its credit 21 years of standing experience and service in the cause of education is scheduled to re-open for the academic year 1974-'75 from 10-6-1974.

Our patrons know that we have always had on the rolls of our college highly educated, experienced and efficient tutors under whose able guidance we have been able to produce enviable results year after year.

For girl students we run a regular and separate session with lady tutors in the afternoon. There is a separate session for Employees too in the evening. The morning session is meant for young boys.

We have, this year, added classes for K.G. and Primary with a view to run a regular High School in future.

Hence, you are, in your own interest advised to drop in (Any time between 9 A.M. to 9 P.M.) and meet us; see things for yourself, ensure your trust in us and join us with confidence for any of the following courses:

OSMANIA MATRIC: Nov. '74/ March '75.

Candidates who have passed their 7th Class can appear for the Matriculation examination of the Osmania University in either Nov. '74 or March '75 provided they attain 14 years of age at the time of the examination. Classes for Nov. '74 have just commenced, and those for March '75 will commence on 10-6-74.

Separate classes for girls: Postal tuition and affiliation provided; Media: English, Telugu, Hindi and Urdu.

INTERMEDIATE: March, '75.

Fresh classes in Arts and Commerce for the above examination in English Telugu and Hindi media will commence on 10-6-74. Candidates who have passed their S.S.C., Osmania Matric (X) or an examination that is recognised as equivalent thereto in March '73 or before can appear in March '75. Separate classes for Girls: Postal tuition and affiliation provided.

B.A., B.Com., Parts I & II Nov. '74.

Candidates who have passed their P.U.C. or Intermediate examination or an examination recognised as equivalent thereto in Nov. '71 or before can appear at both Part I and II of the B.A., or B.Com. degree examination (together) in Nov. '74 privately, and those who have passed the abovesaid qualifying examinations in Nov. '72 or before may appear at Part I in Nov. '74 and Part II in Nov. '75. Classes for both the parts have since commenced. Timings:— 5-30 to 9-30 P.M. Separate classes for girls in the afternoon are scheduled to commence on 10-6-1974. Media: English only. Postal Tuition and Affiliation provided.

K.G. AND PRIMARY.

We have, this year, opened an ideal Kindergarten and Primary School to cater to the ever increasing need of the times and upon the insistance of our patrons and old students most of whom are now married and blessed with children. Teach your children the 'Froebel's Play-way' method of education in a congenial, cordial and cosmopolitan atmosphere. Our efficient and experienced (Anglo-Indian) Lady Teachers do guarantee their success. Media: English only. Limited seats this year.

(Smt. Lakshmi Devi), M.A. Vice-Principal.

(DR. Y. VITTAL RAO), M.A. Ph.D., B.Ed., PRINCIPAL.

జైలులోని బందిపోటు దొంగలు సినిమాల్లో నటించే అవకాశం

భోపాల్, జూన్ 6 (పి. టి. ఐ.)

బొంబాయికి చెందిన ఒక చలనచిత్ర నిర్మాత తలపెట్టిన చిత్రంలో నటించేందుకు అనుమతించవలసిందిగా బందిపోటు వృత్తి విడనాడి ప్రస్తుతం నిర్బంధంలో ఉన్న బందిపోటు నాయకులు మాధోసింగ్ మొహర్‌సింగ్ ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకొన్నారు.

వారిద్దరు ప్రస్తుతం ఘ్వాలియర్ జైలులో ఉన్నారు. వారిదరఖాస్తులు అందినవనీ, వారిని పెరోల్‌పై విడుదలచేయవచ్చునా అనే విషయం పరిశీలనలో ఉన్నదనీ ప్రభుత్వ అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

స్టాంపుల చట్టం

హైదరాబాద్ జూన్ 6

రాష్ట్రపతి ఆమోదం పొందిన 1974 భారత స్టాంపుల (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టం (1974 వ సం. 20 వ చట్టం)1974 మే 25 వ తేదీ ఆంధ్రప్రదేశ్ గజెటులో ప్రచురించబడింది. జూన్ 1 వ తేదీ నుండి యీ సవరణ చట్టం అమలులోకి వచ్చినది.

సవరణ చట్టంలోని ముఖ్యాంశాలు దిగువ యివ్వబడినాయి: 1974 జూన్ 1 వ తేదీ నుండి చెల్లించే స్టాంపు డ్యూటీ రేట్లను కొత్త పెద్దాలు 1 ఎ నిర్దేశిస్తుంది.

దాని విక్రయాది పత్రాలకు చెందిన రస్తా వేజులపై రేట్లు అరశాతం పెంచబడింది. తనఖా రస్తా వేజులపై స్థిర తనఖా రస్తా వేజులపై స్టాంపు డ్యూటీని 3/4 శాతం పెంచారు. మరో విధంగా నిర్దేశించబడని అగ్రిమెంట్లపై డ్యూటీని 5 రూపాయలుగా నిర్ణయించారు. 31 వ సెక్షన్ క్రింద గరిష్ఠ ఎడ్యుకేషన్ ఫీజును (భారత స్టాంపుల చట్టం క్రింద కలక్టరు నిర్దేశించే స్టాంపు డ్యూటీ ఫీజు) 5 నుండి 15 రూపాయలకు పెంచారు.

కొన్నిరస్తావేజులకు సంబంధించిస్టాంపు డ్యూటీ రేట్ల దశలను తగ్గించడం జరిగింది.

భూమి హక్కు విడుదలకు సంబంధించిన కొత్త ఆర్టికల్ 46 (బి) తనఖా హక్కు విడుదలకు సంబంధించిన కొత్త ఆర్టికల్ 46 (సి) దాన విక్రయాది పత్రాలకు చెందిన రేట్లనే వాటికి కూడా నిర్దేశించాయి.

సిద్ధిపేట నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం

సిద్ధిపేట, జూన్ 6

సిద్ధిపేట నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు శ్రీ ఎమ్. రాధాకిషన్‌రావు. ఉపాధ్యక్షులు: శ్రీయుతులు సి. బాలయ్య కృష్ణమూర్తి, పి. మల్లేశం, ప్రధాన కార్యదర్శి: శ్రీ సయ్యద్ రోసన్ మున్నావర్, కార్యనిర్వాహణ కార్యదర్శి: శ్రీ సి. మాధవరెడ్డి, సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు ఎమ్. డి. హమీయెద్దీన్, డి. ఎస్, మల్లయ్య. కోశాధికారి: శ్రీ వి. ఎస్. వెంకటేశ్వర్‌రావు.

జూట్ మిల్లు కప్పుకూలి ఇదరి మృతి

మరి 19 మందికి గాయాలు

కలకత్తా, జూన్ 6 (పి.టి.ఐ)

నిన్న సాయంత్రం హౌరా ప్రాంతంలో తుపాను గాలులు వీచిన ఫలితంగా ఒక జనపనార మిల్లు పైకప్పులో కొంత కూలిపోగా ఇద్దరు మరణించారు. మరి 19 మంది గాయపడ్డారు. అగ్నిమాపక దళం, పోలీసులు, పౌర రక్షణదళాల సిబ్బంది శిథిలాల కింద చిక్కుపడినవారిని బయటకు తీస్తున్నారు.

ఆకాశవాణి

శనివారం 8-6-1974

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ॥ 6–00 వందేమాతరం 6–04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6–10 భక్తిరంజని 6–40 సూక్తిముక్తావళి 6–45 పొలం పనులు 6–55 వాద్యగోష్ఠి 7–15 సంగీత శిక్షణ 7–30 సంగీతసుధ 7–40 ప్రాంతీయవార్తలు 7–45 చిత్రసీమ 8–20 బి. లలిత, వి. హరిప్రియ 9–00 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 12–40 కార్మికుల కార్యక్రమము 1–10 చిత్రసీమ 1–25 పాడి–పంట 1–30 బి. లలిత, వి. హరిప్రియ 1–59 వాతావరణ సూచన 2–10 లలిత సంగీతం 2–30 బాలానందం 3.04 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5–30 లలిత సంగీతం 6–05 ప్రాంతీయ వార్తలు 6–15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6–25 సైనిక ప్రకటనలు 6–30 గ్రామసీమలు 6–55 మాటామంతి 7–15 ఇల్లూ వాకిలి 6–50 దరలు వాతావరణం 7–40 సేద్య సమాచారం 7–45 వార్తావాహిని 8–00 మీరుకోరిన పాటలు 8–10 వాద్యవృంద 9–15 నాటిక (విజయవాడనుండి రిలే) 9 30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11–04 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ॥ 6–30 వందేమాతరం, మంగళధ్వని 6–40 ఈశ్వరఅల్లా తేరేనాం యువవాణి: 7–02 కార్యక్రమావళి 7–05 లలిత సంగీతం 7–30 ఫిల్మ్‌గానే 7–50 యూనివర్సిటీ విద్యార్థులకు 8–10 చిత్రసీమ 8–20 పాశ్చాత్య సంగీతం 9–00 బడేగులాం అలీఖాన్ 9–30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 1–45 వాద్య సంగీతం 2–00 ఫిల్మ్‌గానే 2–20 ఫిల్మ్‌గానే 2–30 తన్నుడ కార్యక్రమము 3–02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5–30 యువవాణి కర్ణాటక సంగీతం 6–45 చిత్రసీమ 6–10 నాటిక 6.40 చిత్రసీమ 7–02 కార్యక్రమావళి 7–05 ఉర్దూ కార్యక్రమము 7–40 సాహిత్య పరిచయము 7–50 వారం వారం 8–02 కార్యక్రమ వివరణ 8.05 హిందూస్థానీ సంగీతం 8–15 రేడియో వార్తా ప్రసారం 8.25 సుగం సంగీత్ 9–00 బడేగులాం అలీఖాన్ 9–30 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10–30 ప్రసార సమాప్తి.

అధిక ఎగుమతులకై చటోపాధ్యాయ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 6

భారత ప్రభుత్వ వాణిజ్యశాఖ మంత్రి, ప్రొఫెసర్ డి. పి. చటోపాధ్యాయ బొంబాయిలో ఇంజనీరింగ్ సామగ్రుల ఎగుమతి అభివృద్ధి వ్యవహారాల సంఘం ఏర్పాటు చేసిన గోష్ఠిని ప్రారంభిస్తూ ఎక్కువమంది కార్మికులకు పని కల్పించే అవకాశం విదేశాలలో విరివిగా అమ్ముడుపోయే అవకాశం ఉన్న పలురకాలవాడకం సరుకులు పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడానికి ఇంజనీరింగ్ సామగ్రిలు పరిశ్రమలు గట్టిగా పూనుకోవాలనీ, తద్వారా వీటి ఎగుమతి పెంపొందింపచేయడానికి వీలు కల్పించాలనీ అన్నారు. ఈ పరిశ్రమలలో తయారయ్యే యంత్రాలు, యంత్రసాధనాలు కాక ఇతరమైన వాడకం సరుకులే ఎక్కువగా తైవాన్, హాంగ్‌కాంగ్ దక్షిణకొరియాలకు ఎగుమతి అవుతున్నాయనీ చిన్నతరహా పరిశ్రమలలో పలురకాల వాడకం సరుకుల ఉత్పత్తి మరింతగా పెంపొందింపచెయ్యాలనీ, పెట్రోలియమ్ సమృద్ధిగా లభిస్తున్న పశ్చిమ ఆసియాదేశాలలో పెద్ద ఎత్తున నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయనీ మనం వివిధ రంగాలలో ఉత్పత్తి పెంపొందింపజేసి సాంకేతిక పరిజ్ఞానం విషయంలో మరింత ప్రావీణ్యం సంపాదించి ఆ దేశాలలో జరుగుతున్న కృషిలో పాల్గొనగలగాలనీ, తాము ఇటీవల పశ్చిమ ఆసియాదేశాల వాణిజ్య శాఖల మంత్రులతో ఈ విషయమై చర్చలు జరపామనీ, ఫలితంగా మనకు ఇటువంటి అవకాశం లభించగలదని ఆశాభావం కలిగిందనీ, పశ్చిమ ఆసియాదేశాలకు పలురకాల ఇంజనీరింగు సామగ్రులు, వాడకం సరుకులు ఇప్పటికంటే ఇంకా ఎక్కువగా ఎగుమతి అయ్యేలా చూడాలనీ కేంద్రమంత్రి శ్రీ చటోపాధ్యాయ తమ ప్రసంగంలో ఉద్ఘాటించారు.

హిందీ పరీక్షల ఫీజు చెల్లింపునకు గడువు

హైదరాబాద్, జూన్ 6

హిందీ ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలఫీజు చెల్లించడానికి గడువును పొడిగించారు.

జుర్మానాలేకుండా ఈ ఫీజును ఈ నెల 15వ తేదీవరకు చెల్లించవచ్చు.

జుర్మానాతో చెల్లించడానికి జూలై 5వ తేదీని చివరి గడువుగా నిర్ణయించారు.

ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలు ముందుప్రకటించినట్లే ఆగస్టు నెలలోనే జరుగుతాయి. వీటికి ఫీజు చెల్లించడానికి నిర్ణయించిన గడువులలో ఎట్టిమార్పులేదు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, జూన్ 6

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, జూన్ 7న హైదరాబాదు నుండి కారులో బయలుదేరి కొండపాక వెళ్తారు. అక్కడ ఉదయం 11–00 గంటలకు హరిజన కాలనీకి ప్రారంభోత్సవం చేస్తారు. ఆ తర్వాత తడకపల్లి గ్రామంలోని సమిష్టి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తారు. సిద్దిపేటలో 4–30 గంటలకు పట్టణమంచినీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవం చేస్తారు. రాత్రి 7–15 గంటలకు బహిరంగసభలో ప్రసంగిస్తారు. అదేరోజు రాజధానికి తిరిగి వస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, జూన్ 17న హైదరాబాదు నుండి బయలుదేరి గద్వాల వెళ్తారు. అక్కడసాయంత్రం 4.30 గంటలకు పాలశీతల కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తారు. రాత్రి 7.00గంటలకు జూలలపాలెంలో మహాసభకు ప్రారంభోత్సవంచేస్తారు అదేరోజు రాత్రి రాజధానికి తిరిగి వస్తారు.

విద్యాశాఖమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు, జూన్ 8న హైదరాబాదు నుండివినూనంలో బయలుదేరి మద్రాసు వెళ్తారు. జూన్ 11న రాజధానికి తిరిగి వస్తారు.

విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జి. రాజారావు, జూన్ 12 న హైదరాబాదు నుండి బయలుదేరి ఖమ్మం వెళ్తారు. ఆ తర్వాత హిల్వాంచలో సేంట్‌థామస్ పాఠశాలను ప్రారంభోత్సవం చేస్తారు. మరుసటిరోజు సూర్యాపేట సందర్శించి, రాజధానికి తిరిగి వస్తారు.

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher K. R Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.

మేము హైడ్రాలిక్ పరీక్ష అని అంటున్నామంటే ప్రతి ఒక్కపైప్‌పై, ఆ పరీక్ష చేస్తున్నామన్నది నిజం.

అదేమి జెనిత్ నాణ్యతకు కారణం!



అభివృద్ధిని కాంక్షించే రైతులందరూ ఎన్నికచేసే ఉత్పాదనలు

జెనిత్ సంస్థలో నాణ్యతమీద ప్రత్యేక శ్రద్ధ. ఎప్పుడో ఎక్కడో ఒక్కటో కాదు ప్రతి పైప్ పైనా కూడా తీసుకోబడతాయి. ఉదాహరణకి జెనిత్ సంస్థ జరిపే హైడ్రాలిక్ పరీక్ష కారణంగా ప్రతి పైప్ కూడా భారతీయ, బ్రిటిష్ మరియు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 50 కి.గ్రా/సిఎమ్² పీడనమునకు తట్టుకోగలవన్నది ఋజువు అవుతుంది.

వ్యవసాయ, పారిశ్రామిక మరియు నిర్మాణ వ్యవస్థలలోని అవసరాలకొరకు రకరకాల స్టీల్ పైప్‌లను జెనిత్ సంస్థ తయారు చేస్తోంది. జెనిత్ సంస్థకు భారతదేశం నుండి పైప్‌ల ఎగుమతి ప్రారంభించిన మనతకు ప్రభుత్వ యోగ్యతా పత్రము లభించింది. నేడు యు.ఎస్.ఎ., యు.కె., దేశాల తోపాటు 45 విదేశాలలో జెనిత్ ఉత్పాదనల యొక్క నిపుణత ప్రయోగపూర్వకంగా నిరూపింపబడి రికార్డుగా నిలిచింది.

జెనిత్ స్టీల్ పైప్స్ లిమిటెడ్,
195, చర్చ్‌గేట్ రిక్లమేషన్, బొంబాయి-400 020.
ఫోన్: 294445 గ్రామ్స్: ZENPIPES బెల్స్: 01-[illegible]

everest/865/ZSP/tl